

క్యూలైన్లలో భక్తులు, స్వామివారికి ప్రత్యేక పూజలు


భక్తజన సంద్రం.. యాదాద్రి క్షేత్రం

20

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

యాదాద్రి

భువనగిరి

ఆదివారం 13 ఆగస్టు 2017

శ్రీరస్తు శుభమస్తు

నేడు వేలాది వివాహాలు... అశ్వని నక్షత్రం

మంచి ఘడియలు

ముస్తాబైన మండపాలు..

బంగారం దుకాణాలు కళకళ

వివాహాల్లో ముఖ్యమైనవి బంగారు ఆభరణాలు. కల్యాణ సమయంలో ఒప్పుకున్న ప్రకారంగా బంగారు ఆభరణాలను తప్పనిసరిగా పెళ్లి కూతురు మెడలో అలంకరించాల్సిందే. బంగారం ధర కొద్దిగా పెరిగినప్పటికీ స్థోమతకు తగినట్లుగా బంగారాన్ని కొనుగోలు చేస్తున్నారు.



శుభకర శ్రావణ మాసం... ఈ మాసమంతా శుభ ఘడియలు ఉండటంతో పెద్ద సంఖ్యలో వివాహాలు నిశ్చయమయ్యాయి. ఆదివారం ఒక్కరోజే భారీగా పెళ్లిళ్లు జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 18వేల వివాహాలు ఈ రోజున జరగనున్నట్లు పండితుల అంచనా. జిల్లాలో మూడు వేల వరకు జరగనున్నాయి. ఈనెల 9, 11, 12వ తేదీల్లో కూడా మంచి ముహూర్తాలు ఉండటంతో వివాహాలు జరిగాయి.

వివరాలు 7 లో...

వైకుంఠదామాలకు..

మోక్షమెప్పుడో..?



- జిల్లాలో మంజూరైనవి 92
- పనులు ప్రారంభమైనవి నాలుగు
- అంతిమ సంస్కారాలకు ఇబ్బందులు

6



19

హరిత మిత్ర

అవార్డుల ప్రకటన


- పంద్రాగస్టు రోజున ప్రదానం



20

ఘనంగా..

శ్రీకృష్ణాష్టమి వేడుకలు



చనిపోయినా..

జీవిద్దాం

- అవయవదానంతో ఇతరులకు ఆయుష్షు
- 216 మంది అవయవదాతలు
- అవగాహన కల్పిస్తున్న జీవన్‌ధాన్
- నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం

వివరాలు 8 లో...

టోల్‌ప్లాజాల వద్ద రద్దీ

- వరుస సెలవులు.. శ్రావణ మాసపు శుభముహూర్తాలతో బారులు తీరిన వాహనాలు



7

ఏడాదికే అధ్వానం

- అంత్య పుష్కరాలపై స్పష్టత కరువు
- నిరుపయోగంగా పుష్కర ఘాట్లు
- ఆలయాల వద్ద ఘాట్ల పరిస్థితీ అంతే..
- కోట్లు వెచ్చించిన నిర్మాణాలు కనుమరుగు



మట్టితో నిండిన దామరచర్ల మండలం అయ్యప్పఘాట్

వివరాలు స్ప్రెడ్‌లో...

చదువుతో పాటు.. కళా సేవ

గుడి కన్నా బడి పదిలం అన్నారు విద్యా వేత్తలు. అలాంటి పవిత్ర భావంతో పాఠశాలలో విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తూనే మరోపక్క వారికి కళల్లో శిక్షణనిస్తున్నాడో ఓ ఉపాధ్యాయుడు. ఆత్మకూరు(ఎం) మండలం కూరెళ్ల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తున్న కట్ట రమేష్ అందిస్తున్న సేవలపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- ఆత్మకూరు(ఎం)



రమేష్ ప్రదర్శిస్తున్న హరిశ్చంద్ర ఏకపాత్రాభినయం (ఫైల్)

చిన్ననాటి నుంచే...

రమేష్ చిన్ననాటి నుంచి స్వతహాగా కళాకారుడిగా పాటలు పాడేవారు. అతను ఉపాధ్యాయ వృత్తి చేపట్టి గత 22 సంవత్సరాలకు పైగా సాంస్కృతిక రంగంలో సేవలందిస్తూ సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. 1987లో ఉపాధ్యాయుడిగా మోత్కూరులో విధుల్లో చేరిన ఆయన ఎక్కువ కాలం ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెర్ల, నర్సాపురం, రాఘవాపురం, దుప్పెల్లి పాఠశాలలతో పాటు ప్రస్తుతం కూరెళ్ల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు పాటలు, జానపద గేయాలు, నృత్యాలు, నాటికలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తూ తనకంటూ మండలంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.

స్వతహాగా కళాకారుడిగా నాటికలు వేస్తూ, పాటలు పాడుతూ మండల, రాష్ట్రస్థాయిలో అనేక బహుమతులు అందుకున్నారు. పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ పొందిన విద్యార్థులు జిల్లాస్థాయిలో గుర్తింపు పొందారు. యూటీఎఫ్ సాంస్కృతిక కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ తోటి ఉపాధ్యాయుల సమస్యలను తన కళారూపాల ద్వారా ప్రదర్శించారు. ఆయన ఏ పాఠశాలలో పని చేసినా ఆ ఊరి ప్రజల ఆదరాభిమానాలు చూరగొని ఆ పాఠశాలను బలోపేతం చేయడంలో మంచి దిట్ట. పాఠశాలల గోడలపై విద్యార్థులకు బోధనా అంశాలకు సంబంధించిన అనేక చిత్రాలను తన సొంత ఖర్చులతో వేయించి జిల్లాస్థాయిలోనే బహుమతులు పొందారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్నప్పుడు 1993లో చేపట్టిన చదువు వెలుగు కార్యక్రమంలో రమేష్ జిల్లా కల్చరల్ డైరెక్టర్‌గా అనేక సామాజిక ప్రదర్శనలు ఇచ్చి సేవలందించారు. సత్యహరిశ్చంద్ర నాటకంలో హరిశ్చంద్రుడిగా ఏకపాత్రాభినయం, పల్లె సుద్దులు వంటి ప్రదర్శనలతో పాటు అనేక పాటలు పాడుతూ విద్యార్థులకు నేర్పేవారు. ఆడ పిల్లల అమ్మకంపై తంగేడు పూలు, నిన్ను నీవు దిద్దుకో, పిల్లగాళ్లెక్కడ, దయ్యాల మేడ, పత్తిపూలు, భారతమ్మ ఎక్కడ, బార్డర్లో సైనికుడు, స్వర్ణభారతి లాంటి అనేక సామాజిక చైతన్యం కలిగిన నాటకాలను విద్యార్థులతో ప్రదర్శింపజేసి జిల్లా వ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. అంతేగాక ప్రస్తుతం తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించారు.



రమేష్‌ను అభినందిస్తున్న ఉప్పునూతల పురుషోత్తమరెడ్డి (ఫైల్)

సృజనాత్మకత వెలికితీయడానికి...



విద్యార్థులకు చదువుతో పాటు కళారూపాలు నేర్పించి వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి దోహదపడతాయన్న ఆలోచనతో కళారూపాలు నేర్పుతున్నా. నా గురువు ఎస్ఎన్.చారి తనను కళాకారుడిగా మలిచారు. ఆయన ప్రోత్సాహమే నేను కళాకారుడిగా ఎదగడానికి దోహదపడింది.

- కట్ట రమేష్



కళాకారుడిగా...

కళాకారునిగా రమేష్ హుష్‌కాకి, పద్మవ్యూహం, గప్‌చుప్, రుద్రమదేవి, గజేంద్రమోక్షం, మనుషులొస్తున్నారు జాగ్రత్త, సత్యహరిశ్చంద్ర లాంటి నాటక ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. పాఠశాలలోనే వివిధ కార్యక్రమాల రూపకల్పన చేస్తూ విద్యార్థులతో వాటిని ప్రదర్శించారు.



కోయవారి వేషధారణలో విద్యార్థినులు (ఫైల్)

అందుకున్న ప్రశంసలు...

చదువు-వెలుగు కార్యక్రమంలో విశేష కృషి చేసినందుకు నాటి కలెక్టర్ ఎన్‌కె.నర్సింహారావు, రంజివ్ రక్కర్ఆచార్య, సబ్ కలెక్టర్ రజత్‌కుమార్, కలెక్టర్ ముక్తేశ్వర్‌రావు, ఉప్పునూతల పురుషోత్తంరెడ్డి, నర్రా రాఘవరెడ్డి, ఎలిమినేటి మాధవరెడ్డి, సినీనటులు బాబుమోహన్, జమున, గుండు హనుమంతరావు, ఆలీ, ఉత్తేజ్, ప్రభాకర్‌రెడ్డితో పాటు అధికారులతో బహుమతులు, ప్రశంసలు అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా పలుమార్లు సన్మానం పొందారు.



భూ నిర్వాసితులందరికీ పరిహారం

- లింగ్యానాయక్, ఆర్డీవో, దేవరకొండ

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



ఆంధ్రజ్యోతి: ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న రైతుల పరిహారం ప్రక్రియ పూర్తయిందా?

ఆర్డీవో: డిండి ఎత్తిపోతల, నక్కలగండి రిజర్వాయర్‌ల కింద 15 వేల 500ల ఎకరాల భూములు ముంపునకు గురవుతున్నాయి. 10 వేల ఎకరాల వరకు భూ నిర్వాసితులకు పరిహారం అందచేశాం. నూతన చట్టం ప్రకారం అందరికి పరిహారం అందజేస్తాం. ఆందోళన చెందవద్దు.

ఆంధ్రజ్యోతి: డిండి ఎత్తిపోతల పనులలో జాప్యానికి కారణం ఏమిటి?

ఆర్డీవో: డిండి ఎత్తిపోతల రిజర్వాయర్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. కిష్టరాయన్‌పల్లి, శివన్నగూడెం రిజర్వాయర్‌ల కింద పరిహారంలో జాప్యం జరిగింది. అందిరికి పరిహారం అందిస్తాం.

ఆంధ్రజ్యోతి: డివిజన్‌లో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములమాటేమిటి?

ఆర్డీవో: ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే కేసులు నమోదు చేస్తాం. భూములను గుర్తించి కంచె ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రేషన్ సరుకులు పక్కదారి పడకుండా ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

ఆర్డీవో: రేషన్ దుకాణాలపై నిఘా ఏర్పాటుచేశాం. సరుకులను పక్కదారి పట్టిస్తే డీలర్లపై చర్యలు తీసుకుంటాం. ప్రజలు సమాచారం అందించాలి.

ఆంధ్రజ్యోతి: గ్రీవెన్స్‌డేలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను పరిష్కారంలో జాప్యం జరుగుతుందన్నారు.

ఆర్డీవో: ప్రతి సోమవారం ఆర్డీవో కార్యాలయంతో పాటు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్‌డే నిర్వహించి ప్రజలనుంచి ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వాటర్‌గ్రిడ్ పనులు ఎలా కొనసాగుతున్నాయి?

ఆర్డీవో: డివిజన్‌లోని పీఏపల్లి మండలం కోదండాపురం వద్ద వాటర్‌గ్రిడ్ పనులు కొనసాగుతున్నాయి. సంపు నిర్మాణ పనులు పూర్తికావ స్తున్నాయి.

ఆంధ్రజ్యోతి: దేవరకొండ నియోజకవర్గంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారా?

ఆర్డీవో: దేవరకొండ నియోజకవర్గంలో మొదటి విడతగా 400ల ఇళ్లు మంజూరు కాగా నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

- దేవరకొండ

మన దేవాలయం

భక్తుల కోర్కెలు తీరుస్తున్న వేణుగోపాల స్వామి



బొమ్మలరామారం: మండలంలోని ప్యారారం గ్రామంలో కొలువుదీరిన వేణుగోపాల స్వామి భక్తుల కోర్కెలు తీరుస్తూ కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. పూర్వీకులు ఆ గ్రామలో మంచి నీటి కోసం బావితవ్వుతుండగా పద్మనాభస్వామి విగ్రహం బయటపడగా ఆదే సమయంలో పద్మనాభ స్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించి చిన్నపాటి ఆలయాన్ని నిర్మించారు. ఆలయాన్ని వేణుగోపాల స్వామిగా ఆలయంగా నాటి నుంచి పిలుచుకుంటు వస్తున్నారు. దినదిన అభివృద్ధిలో భాగంగా పూర్వీకులు నిర్వహించిన ఆలయాన్ని తొలగించి దాతల సహకారంతో నూతన ఆలయాన్ని ఏర్పాటు చేశారు. వేణుగోపాల స్వామి ఆలయంతో పాటు హనుమాన్ ఆలయాన్ని కూడా ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ప్రతిరోజూ ఈ ఆలయాల్లో దూప దీప నైవేద్యాలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించుకుంటారు. ప్రతీశని, సోమ, గురువారాల్లో ఆలయంలో భక్తులు ఆలయం చుట్టూ ప్రదర్శన నిర్వహించుకొని తమ మొక్కులను తీర్చుకుంటున్నారు. ప్రతీ ఏటా కృష్ణాష్టమి, హనుమాన్ జయంతి, శ్రీరామనవమి పర్వ దినాలలోఉత్సావాలు నిర్వహిస్తారు. పూర్వీలకులు ప్రతిష్ఠించిన విగ్రహాలకు ప్రతీ రోజు పలురకాల అభిషేకాలు నిర్వహిస్తున్నారు.

నెలనెలా వేతనాలు రాక ఇబ్బందులు

ఉద్యోగపర్వం

రామన్నపేట: భవిత కేంద్రంలో చెవిటి, మూగ, మానసిక వికలాంగులకు సేవలు అందిస్తున్న టీఈ రిసోర్స్ పర్సన్‌లకు సరిపడు వేతనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్రంలో టీఈఆర్‌పీ 936 మంది, కేర్ వ్యాయర్‌లు 546మంది పని చేస్తున్నారు. వీరు పిల్లలకు అనేక సేవలు అందిస్తున్నారు. 11సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. తొలుత టీఈఆర్‌పీలకు రూ.4500లు, కేర్‌వ్యాయర్‌లకు రూ.2,500లు ఇచ్చేవారు. ఈ వేతనం సరిపోకపోవడంతో పలు మార్లు చేపట్టిన ఆందోళనలకు రెండు మూడు సంవత్సరాలకు కొంత వేతనం పెంచుతూ ప్రస్తుతం టీఈఆర్‌పీలకు రూ.15వేలు, కేర్‌వ్యాయర్‌లకు రూ.3వేలు ఇస్తున్నారు. ఈవేతనం కూడ నెలనెలా సక్రమంగా అందిచడం లేదు. మూడు నాలుగు నెలలకోసారి చెల్లిస్తుండడంతో ఇబ్బందులకు గురవుతున్నారు.

సమానపనికి సమానవేతనం చెల్లించాలి



సమానపనికి సమానవేతనం చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలి. వేతనాలతో కూడిన ప్రసూతి సెలవులు అందించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా ఉన్న తమను రెగ్యులర్ చేయాలి.

-ఝాన్సీ, టీఈఆర్‌పీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి, రామన్నపేట

లక్ష్మీదేవికాల్వలో పత్తి చేను ధ్వంసం



ధ్వంసమైన పత్తి చేను

అడ్డగూడూరు: మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి పత్తి పంటను ధ్వంసం చేశారు. గ్రామానికి చెందిన మామిడాల అయోధ్య తన అన్న కుమారుడు మామిడాల వీరేశంను దత్తత తీసుకుని తన స్వంత భూమిని అతని పేరున పట్టా చేశారు. కొద్దికాలం గడిచిన తర్వాత తనను చూడటం లేదని, తన భూమి తనకే కావాలంటూ కోర్టుకు వెళ్లాడు. పెద్దమనుషుల సమక్షంలో అయోధ్యకు పోషణ నిమిత్తం సంవత్సరానికి రూ.75 వేలు ఇచ్చేలా ఏర్పాటు చేశారు. కొంత కాలానికి వారిరువురి మధ్య వివాదాలు తలెత్తడంతో నవంబర్8 2015న కిరాయి హంతకులతో అయోధ్యను హత్య చేయించినట్లు పోలీసుల విచారణలో తేలింది. అన్యాయంగా అయోధ్యను హత్య చేయించారని, వీరేశాన్ని భూమి మీదకు వెళ్లకుండా ఇతర బంధువులు, గ్రామస్థులు అడ్డుకున్నారు. గ్రామస్థులు, బంధువులు పది మందిపై కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరం వరకు ఆ భూములు పడావు ఉండగా ఈ సంవత్సరం వీరేశం కౌలుకు ఇచ్చాడు. కౌలు రైతులు అందులో పత్తి వేయగా గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి ఎకరం పత్తి పంట ధ్వంసం చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి కేసు నమోదు చేస్తామన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెన్‌పహాడ్: పెన్‌పహాడ్ మండలం అనాజిపురం మూసీ నుంచి అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుకట్రాక్టర్లను ఎంఆర్ఐ మర్కాల రంజిత్‌రెడ్డి శనివారం పట్టుకున్నాడు. ఏపూరు, అనాజిపురం, తాళ్లఖమ్మంపాడు గ్రామాలకు చెందిన మూడు ఇసుకట్రాక్టర్లు ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకుని పెన్‌పహాడ్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

సమాజ సేవలో యువత ముందుండాలి



మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా కన్వీనర్ డాక్టర్ లక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు: సామాజిక సేవా కార్యక్ర మాల్లో యువత ముందుండాలని రెడ్‌క్రాస్ సంస్థ యాదాద్రిభువనగిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి కోరారు. మండలంలో శనివారం శ్రీసంతోష్ డిగ్రీ కళాశాలలో రెడ్‌క్రాస్ జూనియర్ క్లబ్ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. రెడ్‌క్రాస్ సంస్థకు జూనియర్ క్లబ్ ఏర్పాటు చేయడం జిల్లాలో ఇదే ప్రథమమన్నారు. ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందిస్తున్న అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థ అయిన రెడ్‌క్రాస్‌లో యువత చేరి వారు ఒక యూనిట్‌గా ఏర్పడి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత, విద్యార్థులు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మాదవద్రవ్యాలకు లోనుకాబోమని, వాటికి వ్యతిరేకంగా పోరాడుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సంతోష్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, టెలికం అడ్వయిజరీ కమిటీ సభ్యుడు సిహెచ్.సత్యంగౌడ్, రెడ్‌క్రాస్ సంస్థ మోత్కూరుశాఖ అధ్యక్ష, కార్యదర్శులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎన్.చారి, డైరెక్టర్ పి.మరియన్న, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నిమ్మల వెంకటేశ్వర్లు, ఎస్.భాస్కరాచారి, సింగిల్‌విండో మాజీ ఛైర్మన్ చింతల విజయభాస్కర్‌రెడ్డి, ఎన్.అండాలు, రెడ్‌క్రాస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఉదయ్‌చందర్‌రెడ్డి

మోత్కూరు: యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టీపీసీసీ యూత్ రాష్ట్ర నాయకుడు చామల ఉదయ్ చందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలో జరిగిన యూత్ కాంగ్రెస్ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడాలన్నారు. ఈ సందర్భంగా ఉదయ్‌చందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్నగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కొణతం నరేందర్‌రెడ్డి, పైళ్ల ప్రభాకర్ రెడ్డి, కె.ఉపేందర్‌రెడ్డి, జక్కుల రాంయాదవ్, కె.విజయ్‌చందర్, నల్లకుమార్, మైనార్టీ సెల్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి ఎండి.సమీర్, కె.నర్సింహ, ఎం.అశోక్, డి.సోమలింగాచారి, బి.రాము, ఎల్.జనార్దన్, ఎం.యాకయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

భువనగిరి క్రైం: రైలు కిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన భువనగిరి-పగిడిపల్లి స్టేషన్ల మధ్య జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్కపల్లి మండలం పల్లెపహడ్ గ్రామానికి చెందిన మంత్రి రాములు (52) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడు. ఈ క్రమంలో భువనగిరి- పగిడిపల్లి స్టేషన్ల మధ్యన గుర్తుతెలియని రైలుకు పట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇది గమనించిన విధి నిర్వహణలో ఉన్న గ్యాంగ్‌మెన్ రైల్వే పోలీసులకు సమాచారమిచ్చాడు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రాములు మృతదేహనికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ ఎల్లయ్య తెలిపారు.

లాడ్జీలపై పోలీసుల దాడులు

యాదాద్రి రూరల్: పట్టణ పరిధిలోని లాడ్జీలపై శనివారం పోలీసులు ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. పోలీసులు నిర్వహించిన దాడుల్లో లాడ్జీలలో అక్రమంగా ఉన్న 7 జంటలను పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

కంటేనర్ బోల్తా పడి డ్రైవర్‌కు గాయాలు



రోడ్డుపై పడిన లారీ

వలిగొండ: ప్రమాదవశాత్తు ఓ భారీ కం టేనర్ అదుపు తప్పి బోల్తా పడి డ్రైవర్‌కు గాయలయ్యాయి. ఈ సంఘటన మండలం లో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. భు వనగిరి నుంచి చిట్యాల వైపుకు వెళ్తున్న ఓ కంటేనర్ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అదుపు తప్పి రోడ్డు పై పడిం ది. డ్రైవర్ వీరపాల్ గాంగుపార్ (35) లారీ లో ఇరుకుపోయి కాలు విరిగింది. 108 సి బ్బంది క్షతగాత్రున్ని బయటకు తీసి భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. సుమారు 1కిలో మీటర్ దూరం ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎస్ఐ వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని క్రేన్ తెప్పించి ఆ భారీ కంటేనర్‌ను తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురిపై కేసు

భువనగిరి క్రైం: డ్రంకెన్ డ్రైవ్‌లో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి మండలంలోని రాయిగిరి గ్రామంలోని భూపాలపల్లి-హైద్రాబాద్ జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా మూడు కార్లు, రెండు బైక్‌లు ఆటోను సీజ్ చేసి ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా, జైలుశిక్ష ఉంటుందని ఆయన వాహనాదారులను హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మోటకొండూర్: చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందింది. ఈ సంఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..రాయకుంట పల్లి గ్రామానికి చెందిన తప్పెట రాములమ్మ (56) ఆర్థిక ఇబ్బందులు తాళలేక గత ఆదివారం ఇంట్లో పురుగుల మందు తాగింది. చుట్టూ పక్కల వారు గమనించి ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. వారం రోజులుగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఆమె మృతి చెందింది.

24మంది ఏఆర్ఎస్ఐలకు పదోన్నతి

నల్లగొండ క్రైం: అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో పనిచేస్తున్న 24 మంది ఏఆర్ ఎస్ఐలకు ఆర్ఎస్ఐలుగా పదోన్నతి కల్పిస్తూ బెటాలియన్స్ ఐజీ బిస్తా ఆదేశాల మేరకు 12వ బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్ శనివారం ఉత్తర్వుల కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉన్నతంగా పనిచేసి బెటాలియన్ పేరు నిలబెట్టాలని సూచించారు. కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పదోన్నతి పొందిన 12వ బెటాలియన్ ఏఆర్ఎస్ఐలు

ఘనంగా మాతాజీ విగ్రహ ప్రతిష్ఠ

బొమ్మలరామారం : మండలంలోని పర్వతాపూర్ గ్రామ సమీపంలో గల శ్రీ సాయి సేవా ఆశ్రమంలో మాతాజీ శుకవాని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆశ్రమ నిర్వాహకులు శనివారం ఘనంగా నిర్వహించారు. సుమారు 20ఏళ్లకు పైగా మాతాజీ శుకవానీ ఆశ్రమాన్ని అభివృద్ధి చేస్తూనే మరోవైపు హిందూధర్మం కాపాడేందుకు ఆలయాల నిర్వహణ, పేద విద్యార్థులకు ఉచిత విద్య, అనాథలు, వృద్ధ ఆశ్రమాలు కల్పించి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిందని నిర్వాహకులు తెలిపారు. ఆశ్రమానికి ఆమె చేసిన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు. ఆమె లేని లోటు పూడ్చలేనిదన్నారు. మాతాజీ శుకవాని చేసిన సేవలు మరువలేనివన్నారు.



టెంట్‌హౌస్‌ను ప్రారంభిస్తున్న ఎక్సైజ్ సీఐ మాధవరావు

గుడుంబా బాధితులకు పునరావాసం

మోటకొండూర్ : మండల పరిధిలోని దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన తాటికీయల శంకర్‌కు గుడుంబా పునరావాసం కింద ఏర్పాటు చేసిన టెంట్‌హౌస్‌ను ఎక్సైజ్ సీఐ పి.మాధవరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం గుడుంబ కాస్తూ తహసీల్దార్ ఎదుట బైండోవర్ అయిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు ప్రభుత్వం పునరావాస పథకం ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీస బాల్‌రాజ్‌గౌడ్, మదర్ డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు సీస సత్తయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ సిద్ధిరాజు, ఎక్సైజ్ కానిస్టేబుళ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య భారతంలో పట్టి పీడిస్తున్న జాడ్యాలు

ఆలేరు : ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా సాధించుకున్న 70ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో అనేక జాడ్యాలు పట్టి పీడిస్తున్నాయని, దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని సైకాలజీ లెక్చరర్ దాసి శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనగంటి వెంకటేశం అన్నారు. '70ఏళ్ల స్వాతంత్ర్య భారతం ఎదుర్కొంటున్న సవాళ్లు' అనే అంశంపై డీవైఎఫ్ఐ మండల కమిటీ పట్టణంలో శనివారం నిర్వహించిన సెమినార్‌లో వారు మాట్లాడారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏళ్లు గడిచినా పేదలు మరింత పేదలుగా, ధనికులు మరింత ధనికులుగానే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతున్న దేశంలో లిఖిత రాజ్యాంగం రూపొందించుకున్నప్పటికీ సామాజిక వివక్ష అవాంతరాలు, నిరుద్యోగం, అవినీతి, మతోన్మాదం, మహిళలపై దాడులు వంటి సంఘటనలు నిత్యకృత్యంగా కొనసాగుతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తంచేశారు. సంఘం మండల కన్వీనర్ నవీన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల కో కన్వీనర్ అరవింద్, వీఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, శ్రావణి పాల్గొన్నారు.

బీజేపీ మండల కార్యవర్గం ఎన్నిక

యాదాద్రి రూరల్ : బీజేపీ పట్టణ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గవ్వల శ్రీశైలం, కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, కట్కూం మనోహర్, ప్రధాన కార్యదర్శులుగా దొంత భరత్, రాయిగిరి రాజు, కార్యదర్శులుగా రాంపల్లి ప్రవీణ్‌గౌడ్, సంతోష్, అంకం ఉపేందర్, కాటం లావణ్య, కోశాధికారిగా రంగ సత్యం, బీజేవైఎం అధ్యక్షుడిగా చిత్తార్ల కృష్ణ, కిసాన్ మోర్చా అధ్యక్షుడిగా కంటం పాండు, మజ్దూర్ మోర్చా అధ్యక్షుడిగా కోట ఉమామహేశ్వర్‌రావు, చేనేత సెల్ కన్వీనర్‌గా నల్ల పోశెట్టి, గీత సెల్ కన్వీనర్‌గా గుండ్లపల్లి భిక్షపతిగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ తెలిపారు.

సీనియర్ వైద్యుడు మృతి

రాజాపేట : మండలంలో సీనియర్ వైద్యుడు సీహెచ్.శ్రీరాములు(82) శనివారం మృతిచెందాడు. కొంతకాలంగా ఆయన అనారోగ్యానికి గురయ్యాడు. మండలంలోని ఆర్ఎంపీ డాక్టర్లలో ముఖ్యుడు. 40సంవత్సరాల పాటు వైద్య వృత్తిని నిర్వహించాడు.

సబ్‌స్టేషన్ పనులు ప్రారంభించేదెప్పుడో..?



సబ్‌స్టేషన్ పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకం



సబ్ స్టేషన్ నిర్మించే స్థలం ఇదే

(రాజాపేట)

లోవోల్టేజీ సమస్య తీర్చేందుకు మండలంలోని దూది వెంకటాపూర్ గ్రామంలో నిర్మించదలిచిన విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు 6నెలలైనా ముందుకు సాగట్లేదు. మండలంలో నాలుగు విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. బొందుగుల్ల, పొట్టిమర్రి, పాముకుంట, రాజాపేట గ్రామాల్లో విద్యుత్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. మరో 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ దూదివెంకటాపూర్ గ్రామంలో నిర్మించేందుకు రూ.1.20కోట్లు మంజూరయ్యాయి. గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో సబ్ స్టేషన్ నిర్మాణానికై ఎకరం స్థలాన్ని కేటాయించారు. 20 జనవరి 2017లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అయినప్పటికి నేటికీ పనులు ప్రారంభం కాలేదు. సబ్‌స్టేషన్ నిర్మించే స్థలానికి దగ్గరలో పాఠశాల భవన నిర్మాణం జరుగుతుండడం విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందనే కారణంతో రెవెన్యూ అధికారులు భూమిని ఇప్పటి వ రకు అందించలేదు. గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి సబ్ స్టేషన్ స్థలానికి పాఠశాలకు 40మీటర్ల దూరంలో ఉంటుందని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది ఉండదని తెలిపారు. వెంటనే విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలాన్ని రెవెన్యూ అధికారులు అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

బైపాస్‌పై అండర్‌పాస్ నిర్మించాలి

ఆలేరు : ఆలేరు, జీడికల్ రహదారి మీదుగా చేపడుతున్న హై_వే బైపాస్‌పై అండర్‌పాస్ నిర్మించి ప్రమాదాల బారి నుంచి ప్రజలను కాపాడాలని టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు చామకూర అమరేందర్‌రెడ్డి, ఎండీ.సలీం, జిల్లా నాయకులు ఆరె.రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ అండర్‌పాస్ ఏర్పాటు చేయకుండా హైవే బైపాస్ పనులు చేపడుతుండడంతో ప్రజలు, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతారని ఆందోళన వెలిబుచ్చారు. అధికారులు ఈ విషయంలో స్పందించి అండర్‌పాస్ నిర్మించాలని, లేనిచో పార్టీ ఆధ్వర్యంలో ప్రజాందోళన చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గ్యాదపాక దానయ్య, మండల, పట్టణ కార్యదర్శులు సాంబిరెడ్డి, జెట్ట సిద్దులు, నాయకులు సంతోష్, శ్రీనివాస్, రవి, వెంకటేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అమరేందర్‌రెడ్డి

బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా శ్రీశైలం

భువనగిరి టౌన్ : బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పట్టణానికి చెందిన రత్నపురం శ్రీశైలం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ శనివారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆయన బీజేవైఎం పట్టణ అధ్యక్షుడిగా ఉన్నాడు. క్షేత్ర స్థాయిలో బీజేపీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ.శ్యాంసుందర్‌రావు తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యమ స్ఫూర్తిని మరిచిన కేసీఆర్ : శ్రీధర్‌రెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న శ్రీధర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం) : సీఎం కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని మరిచారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతి శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. మండలంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ కోసం నిజాం నిరంకుశ వ్యతిరేకంగా అనేక మంది పోరాడి ప్రాణత్యాగం చేశారని, దాని ఫలితంగానే 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి లభించిందన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కేసీఆర్ నాటి సీఎంలను డిమాండ్ చేశారని, ప్రస్తుతం అధికారంలోకొచ్చాక ఎంఐఎంకు భయపడి నిర్వహించడం లేదన్నారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ అమరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి బి.ఇంద్రారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.సత్యనారాయణ, ఎం.మత్స్యాచారి, రాంబాబు, ఎల్.వెంకటయ్య, ఎం.నర్సయ్య ఆయన వెంట ఉన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ28, సొరకాయ30, టమాట40, చిక్కుడు46, క్యాప్సికం46, మిర్చి(సన్న)48, మిర్చి(దొడ్డు)35, క్యారెట్48, క్యాబేజీ24, బెండ24, దొండ30, పొట్లకాయ30, చామగడ్డ30, బీర36, కాకర36, ఆలుగడ్డ16, వంకాయ24, బీట్‌రూట్25, గోకర30, బీన్స్40, ఉల్లిగడ్డలు తెల్లవి-18, ఎర్రవి-18.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - నక్షత్రం

ఎస్‌పీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి టౌన్ : 10రోజులుగా సమ్మె చేపట్టిన ఎస్‌పీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దాసరి పాండు అన్నారు. పట్టణంలో శనివారం ఆయన దీక్షా శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్మికులకు కనీస వేతనంగా రూ.18వేలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మాయ కృష్ణ, కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర వెంకట్‌రెడ్డి, సుక్క మల్లేష్, కె.రవి, బి.వెంకటేష్, కె.అంజయ్య, నవీన్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతున్న సీఐటీయు జిల్లా కార్యదర్శి పాండు

జీవో 342ను యథావిధిగా అమలు చేయాలి

భువనగిరి టౌన్ : ఏకీకృత సర్వీసు రూల్స్‌కు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు ఉన్నత చదువులకు వెళ్లేందుకు వెసులుబాటు కల్పించే జీవో 342ని యథావిధిగా అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భిక్షం అన్నారు. భువనగిరిలో శనివారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. జీవో 342 అమలుకు అడ్డంకిగా మారిన మెమోనెంబర్ 26559ను రద్దు చేయాలని, సీపీఎస్ స్థానాన్నే పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండారు రవివర్ధన్, ఉప్పల నర్సయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు చందులాల్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలి

● కొండమడుగులో మన ఊరు మన బాధ్యత శ్రమదానాన్ని ప్రారంభించిన జిట్టా
● గ్రామాల్లో యువ తెలంగాణ కార్యకర్తల శ్రమదానం


కొండమడుగులో రోడ్లు ఊడుస్తున్న జిట్టా


బొమ్మాయిపల్లిలో చెత్త తొలగిస్తున్న బాలకృష్ణారెడ్డి

బీబీనగర్ : గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకుండా అభివృద్ధిని విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గ స్థాయిలో మన ఊరు మన బాధ్యత శ్రమదానం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలంలోని కొండమడుగు గ్రామంలో శ్రమదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల ఏలికలో తెలంగాణ అన్ని రంగాలలో తీవ్రంగా నష్టపోయిందనుకున్న రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు ఆశించినా ఫలితం శూన్యమన్నారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా విస్మరించడం సమంజసం కాదని పేర్కొన్నారు. గ్రామాలలో నిధులు లేని కారణంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీఆర్ఎస్ అధికారం చేపట్టి మూడేళ్లు గడిచిపోతున్న పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడం వల్ల ప్రభుత్వానికి శ్రమదానంతో నిరసన తెలిపి కనువిప్పు కలిగించాలనే మన ఊరు మన బాధ్యత కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తెలిపారు. మండలంలోని 27 గ్రామాలలో యువ తెలంగాణ కార్యకర్తలు స్థానిక ప్రజలతో కలిసి గుంతల రోడ్లను పూడ్చివేసి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో యువ తెలంగాణ నాయకులు చింతల లక్ష్మీనారాయణ, కడెం సాయిలు, సోమారం శంకర్, పాశం శంకర్ రెడ్డి, సామల ప్రవీణ్ రెడ్డి, మద్దూరి జంగయ్య, సుదర్శన్ రెడ్డి, కుమార్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం

- **భువనగిరి రూరల్ :** మౌలిక వసతుల కల్పనకు ప్ర భుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామీణ వ్యవ స్థ పూర్తిగా నిర్వీర్యమైందని యువ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆరోపించారు.. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని 'మన ఊరు మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా యువ తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో శ్రమదానంతో రహదారులు, మురికి కాల్వలను శుభ్రం చేశారు. మండలంలోని బొమ్మాయిపల్లి, చందుపట్ల, బస్వాపురం, హన్మాపురం, బీయన్‌తిమ్మాపురం, కూనూరు, నాగిరెడ్డిపల్లి, వీరవెల్లి, వడపర్తి తదితర గ్రామాల్లో జిట్టా బాలకృష్ణారెడ్డి పర్యటించి వీధుల్లో వేపుగా పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. అదేవిధంగా రోడ్లపై మట్టిని పోసి గుంతలు పూడ్చివేశారు. మురికి కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతోందని స్థానిక ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో వ్యవహరించి గ్రామాలాభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తాడూరి కృష్ణ, కుశంగుల రాజు, మండల కన్వీనర్ రత్నపురం శ్రీను, దాసరి శ్రీనివాస్, జక్కుల కమలాకర్, కస్తూరి పాండు, జిన్న నర్సింహ, బలరాంరెడ్డి, మధు, కుమార్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లకు పని ఒత్తిడి తగ్గించాలి

భువనగిరి రూరల్ : రోజుకు 24 గంటలు ప్రత్యేకంగా, పరోక్షంగా పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను పని ఒత్తిడికి గురి చేయడం ప్రభుత్వానికి తగదని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కంకల సిద్ది రాజు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఎఫ్ఏల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణాకు హరితహారం, స్వచ్ఛ భారత్ మిషన్, పశుగ్రాసం,. పశువుల పాకలు, స్మశానవాటికలు, ఇంకుడు గుంతలు, వ్యక్తిగత మరుగుదొడ్లు తదితర పనులే గాక ఇతర శాఖలకు చెందిన పనులను సైతం ఎఫ్ఏలు తమ భుజాన వేసుకొని నిరంతరంగా శ్రమిస్తున్నప్పటికి అధికారులు షోకాజు నోటీసులు అందిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లను మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఐక్యమత్యంగా ఉంటూ తమ సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా నాయకులు రమేష్, బబ్బూరి శంకర్, ఉపేందర్, రవీందర్, శ్రీహరి, జహంగీర్, హరిబాబు, లింగస్వామి, రమేశ్, మల్లేశ్, నరేందర్ పాల్గొన్నారు.

టీఆర్ఎస్ పాలనలోనే కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం

భువనగిరి టౌన్ : గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే టీఆర్ఎస్ పాలనలో కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత పెరిగిందని ఆ పార్టీ కార్మిక విభాగం డివిజన్ అధ్యక్షుడు మందుల వెంకటయ్య అన్నారు. భువనగిరిలో శనివారం నిర్వహించిన మునిసిపల్ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కార్మికుల బీమాగా రూ.4లక్షలు చెల్లించారన్నారు. సమావేశంలో కార్మికులు పాశం మహేశ్‌కుమార్, జి.నవీన్, వివేక్, టి.కృష్ణ, ప్రతాప్, లక్ష్మణ్, అంజయ్య, అరుణ్, పి.భాస్కర్, విజయ్ పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు, చిన్నరావులపల్లి గ్రామాల్లో బోనాల వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్లి గ్రామ పొలిమేరలో ఉన్న గ్రామ దేవతలకు సమర్పించారు. కుటుంబ సమేతంగా దేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.


కుంతియాకు స్వాగతం పలుకుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులు

కుంతియాకు ఘన స్వాగతం

భువనగిరి టౌన్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించిన కుంతియా తొలిసారి రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా నియోజకవర్గ నాయకులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో శనివారం ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో స్వాగతం పలికి యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో నాయకులు పాశం సత్తిరెడ్డి, బీసుకుంట్ల సత్యనారాయణ, కోట స్వామి, ఎడమ బాలకృష్ణ, నర్సింహ, ఎస్‌కె.మజార్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో పంద్రాగస్టు సందడి

భువనగిరి టౌన్ : పంద్రాగస్టును పురస్కరించుకుని పట్టణంలోని విద్యాసంస్థల్లో క్రీడా సందడి నెలకొన్నది. పలు విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. మరికొన్ని సంస్థల్లో సాంస్కృతిక, ప్రతిభా పాటవ పోటీలు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. పంద్రాగస్టు రోజున విజేతలకు బహుమతులు అందించనున్నారు. శ్రీనవభారత్ డిగ్రీ కళాశాలలో క్రీడా పోటీలను ప్రిన్సిపల్ సీహెచ్.ప్రభాకర్‌గౌడ్ శనివారం ప్రారంభించి మాట్లాడారు.

బస్వాపురం ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచొద్దని వినతి

భువనగిరి రూరల్ : బస్వాపురం ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచకుండా ముందుగా నిర్ణయించిన ప్రకారం 0.8టీఎంసీలకే నిర్మించాలని కోరుతూ మండలంలోని బీయన్‌తిమ్మాపురం గ్రామ నిర్వాసితులు ఫ్యాక్స్ ద్వారా శనివారం సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం పం పించారు. రీ డిజైన్ ప్రకారం ప్రాజెక్టు 11.39టీఎంసీలు నిర్మిస్తే ఐదు గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఒక వేళ ప్రాజెక్టు సామర్థ్యం పెంచాలనుకుంటే ముందుగా నిర్వాసితులకు పునరావాసం కల్పించాకే పనులు ప్రారంభించాలని కోరారు. ముంపునకు గురవుతున్న భూములకు ఎకరాకు రూ.30లక్షలు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు రూ.20లక్షలు పరిహారంతో పాటు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. వినతి పత్రం పంపిన వారిలో భూ నిర్వాసితులు వి.గండయ్య, నర్సింహ, నర్సింహ, గోపాల్, దర్శన్‌రెడ్డి, నర్సిరెడ్డి, అశోక్, భిక్షపతి, విమలాకర్, లింగారెడ్డి, పరమేష్, రాజు ఉన్నారు.

● భువనగిరి మండలంలోని బస్వాపురంలో నిర్మిస్తున్న రిజర్వాయర్‌ను పాత డిజైన్ ప్రకారమే చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో శనివారం నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం మొండి వైఖరి, నియంతృత్వ పోకడాలు మాని ప్రజాబీష్టం మేరకు ప్రాజెక్టులు డిజైన్ చేపట్టాలని సూచించారు. లేనిచో నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీటీసీ దాసరి పాండు, పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, చింతల కిష్టయ్య, అంజయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

బోనాల పండుగకు ఆలయాలు ముస్తాబు


విద్యుత్ కాంతుల్లో పోచమ్మ ఆలయం

భువనగిరి టౌన్ : పట్టణంలో ఆదివారం బోనాల ఉత్సవాలను జరుపుకోనున్నారు. ఇందుకోసం పట్టణంలో పలు ప్రాంతాలలో గల పోచమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ తదితర గ్రామ దేవతల ఆలయాల్లో ఏర్పాట్లు చేశారు. ఒక రోజు ముందుగానే ఆలయాలలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మునిసిపల్ ఛైర్‌పర్సన్ సుర్వి లావణ్య కౌన్సిలర్లు, అధికారులతో కలసి పలు ఆలయాలను సందర్శించి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయాలను విద్యుత్‌దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 14-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ ఆగస్టు5 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 20, సొరకాయ14, టమాట40, చిక్కుడు36, క్యాప్సికం42, గోకరకాయ24, మిర్చి (లావు)38, మిర్చి (సన్న)34, క్యారెట్50, క్యాబేజీ14, బిన్నీస్36, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీరకాయ26, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ14, కీర16, ఉల్లిపొరక14, వంకాయ22.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

● నిధులు ఫుల్.. పనులు డల్

వైకుంఠధామాలకు మోక్షమెప్పుడో..?

● జిల్లాలో 92మంజూరు కాగా నాలుగు పనులే ప్రారంభం ● అంతిమ సంస్కారాలకు తప్పని ఇబ్బంది

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)


మనిషి మరణించాక అంతిమ సంస్కారాల నిర్వహణకు గ్రామాల్లో సరైన వసతుల లేక ఉన్న ఇబ్బందులను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వైకుంఠధామం పేరుతో శ్మశానవాటిక నిర్మాణాలను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. దీంతో శ్మశానవాటిక అభివృద్ధికి జిల్లా యంత్రాంగం మండల అధికారుల ద్వారా ప్రతిపాదనలు సేకరించింది. ఈ ప్రతిపాదనల మేరకు ప్రభుత్వ స్థలాలు, శ్మశాన వాటికల్లో ఎకరం స్థలం అందుబాటులో గల గ్రామాల్లో వైకుంఠదామాల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీల తీర్మానాల మేరకు అంతిమ సంస్కారాలకు అవసరమైన చర్యలు చేపట్టడానికి అనువుగా రూ.10లక్షల నుంచి రూ.10.40 లక్షల అంచనా వ్యయంతో శ్మశానాల అభివృద్ధికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల మేరకు జిల్లాలో పలు గ్రామాల్లో వైకుంఠదామాల నిర్మాణానికి ఉపాధిహామీ పథకంలో మంజూరు చేశారు. ఉపాధి హామీ పథకంలో నిధులు పుష్కలంగా అందుబాటులో ఉన్నా పనులు మాత్రం సాగడం లేదు. దీంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో మరణించిన వారికి గౌరవప్రదంగా అంతిమ సంస్కారాలు జరపడానికి అనేక ఇబ్బందులు పడాల్సివస్తోంది..

వైకుంఠధామాల అభివృద్ధికి రూ.10 లక్షల అంచనా

గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామంలోని శ్మశాన వాటికలో మౌలిక వసతులు కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసం ఒక్కోదానికి రూ.10 లక్షల నుంచి రూ.10.40 వేల వరకు నిధులు మంజూరీ చేశారు. ఈనిధులతో శ్మశానవాటికకు ప్రహరీ, శవాలను దహనం చేయడానికి రెండు బర్నింగ్ ఫ్లాట్‌ఫామ్‌లు, సాంప్రదాయం ప్రకారం దింపుడు కళ్లెం జరపడానికి ప్రత్యేకంగా ఒక ఫ్లాట్‌ఫాం, కాటికాపరి కోసం స్టోర్ రూమ్, నిరీక్షించడానికి రేకుల షెడ్డు, మహిళలు, పురుషులు స్నానం చేయడానికి ప్రత్యేకంగా స్నానపుగదులు, నీటి ట్యాంక్, బోరు, మోటార్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. జిల్లాలోని 16 మండలాల పరిధిలో 92 వైకుంఠదామాల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ.. ఇప్పటి వరకు కేవలం నాలుగు మండలాల పరిధిలో నాలుగంటే.. నాలుగు శ్మశానాల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు.

మంజూరైనవి 92.. నాలుగింటికే శంకుస్థాపనలు

జిల్లాలోని 334 గ్రామ పంచాయతీల్లో 92 గ్రామాల్లో వైకుంఠదామాల అభివృద్ధికి ప్రభుత్వం గతేడాది నిధులు మంజూరీ చేసింది. అయితే ఇప్పటి వరకు జిల్లాలో కేవలం నాలుగు మండలాల్లో.. నాలుగు గ్రామాల్లోనే వైకుంఠదామాల అభివృద్ధికి శంకుస్థాపనలు జరిపారు. మిగిలిన 88 గ్రామాల్లో వైకుంఠదామాలకు నిధులు మంజూరైనా కనీసం శంకుస్థాపనలు సైతం జరుపలేదు. జిల్లాలోని భువనగిరి మండలం బొల్లేపల్లి, రాజాపేట, తుర్కపల్లి, మోత్కూరులో పనులను ప్రారంభించడానికి శంకుస్థాపనలు చేశారు. బొల్లేపల్లి, తుర్కపల్లిలో శంకుస్థాపనలకే పరిమితంకాగా మోత్కూరు, రాజాపేట బేస్‌మేంట్ స్థాయిలో ఉన్నాయి. శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం మంజూరీ చేసిన నిధులు సరిపోవని కొన్ని గ్రామాల్లో ముందుకురావడం లేదు. మరి కొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల కొరత కారణంగా పనులు ప్రారంభం కావడం లేదని అధికారవర్గాలు పేర్కొంటున్నారు.



మౌలిక వసతులు లేని తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్మశానవాటిక

అంతిమ సంస్కారాలకు తప్పని ఇబ్బందులు

జిల్లా పరిధిలోని 334 గ్రామ పంచాయతీల పరిధిలోని చాలా ఆవాస ప్రాంతాల్లో మరణించిన వారికి అంతిమ సంస్కారాలు చేయడానికి సరైన శ్మశానాలు లేవు. దీంతో గ్రామాల్లో వాగు ఒడ్డుకు.. పోరంబోకు భూముల్లో దహన సంస్కారాలు గా విస్తుంటారు. దహన సంస్కారాలకు ఫ్లాట్ ఫామ్స్ లేక నేలపైనే జరుపుతున్నారు. అక్కడ స్నానాలకు గదులు, నీటి సదుపాయాలు లేక పోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. సాంప్రదాయ విరుద్ధమైనా.. కొన్నిగ్రామాల్లో ఇంటి వద్దకు వెళ్లి స్నానాలు ఆచరించాల్సి వస్తోంది. దహన సంస్కారాలకు వచ్చిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అంతిమ సంస్కారాలు పూర్తయ్యేవరకు ఎండలో.. నిరీక్షించాల్సి వస్తోంది. ప్రహరీలు లేని శ్మశాన వాటికలు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులు కృషి చేయాల్సి ఉంది. ప్రభుత్వం మంజూరీ చేసిన నిధులతో వైకుంఠదామాల అభివృద్ధికి పనులు చేపట్టి అంతిమ సంస్కారాలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.

మినీ లోకం



రాజకీయాల్లోకి వెళ్లకుండా ఇక్కడికి వచ్చారేంటి.. మిమ్మల్ని తీసుకోవడం కుదరదు!

మంచి మాట

శత్రువులోనైనా మంచి గుణాలు ఉంటే ప్రశంసించాలి



● చాణిక్యుడు

ఉత్తమ రాష్ట్ర స్థాయి సబ్‌ఆర్డినేట్‌గా కలెక్టరేట్ ఉద్యోగి ఎంపిక

భువనగిరి రూరల్ : కలెక్టరేట్‌లో 4వ తరగతి ఉద్యోగి (సబ్‌ఆర్డినేట్)గా విధులు నిర్వహిస్తున్న కొలుపుల కిష్టయ్యకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ తృతీయ బహుమతికి ఎంపికయ్యాడు. కాగా ఈ నెల 15న హైదరాబాద్ గోల్కొండ కోటలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం కేసీఆర్ ఆయనకు రూ.2లక్షల నగదు పురస్కారం అందించనున్నారు. ఆయన ఎంపికపై కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది హర్షంవ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపిక

భువనగిరి రూరల్ : మండలంలోని అనాజీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం 51వ సీనియర్ బాలుర, బాలికల ఉమ్మడి నల్లగొండ జిల్లా ఖో-ఖో జట్లను ఎంపిక చేసినట్లు ఖో-ఖో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి తెలిపారు. పోటీల్లో 60మంది బాలికలు, 65 మంది బాలురు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 17,18,19,20 తేదీల్లో రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ స్టేడీయంలో జరుగుతున్న 51వ సీనియర్ రాష్ట్ర స్థాయి అంతర్జాతీయ ఖో-ఖో ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ కడారి కృష్ణ, పీఈటీలు ఎన్.కొమురయ్య, ఎ.విజయ్, పి.రమేష్‌రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

నృసింహుడి వారాంతపు ఆదాయం రూ.1.82లక్షలు

మట్టపల్లి(మఠంపల్లిరూరల్): సూర్యాపేట జిల్లా మట్టపల్లి క్షేత్ర శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయ వారాంతపు ఆదాయాన్ని శనివారం క్షేత్రంలో లెక్కించారు. వారం రోజులకు లక్షా 82వేల 664 రూపాయలు ఆర్జిత సేవలు, వివిధ రకాల టిక్కెట్ విక్రయాల ద్వారా వచ్చినట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు.

వక్ఫ్‌బోర్డు జిల్లా కమిటీ నియామకం



భువనగిరి టౌన్ : వక్ఫ్ బోర్డు జిల్లా కమిటీని కలెక్టర్ అనితారామచంద్రన్ నియమించారు. కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరించే కమిటీలో రాచకొండ కమిషనర్, జేసీ, డీఆర్వో, ఆర్డీవో, మునిసిపల్ కమిషనర్ సభ్యులుగా ఉంటారు. మెంబర్ కన్వీనర్‌గా మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి వ్యవహరిస్తారు. మెంబర్ కన్వీనర్ సభ్యులుగా ఏడీ (ఎస్‌అండ్‌ఎల్ ఆర్), జిల్లా రిజిస్టర్ వ్యవహరిస్తారు. అదేవిధంగా సభ్యులుగా స్థానిక ఎండీసీ అధ్యక్షుడు ఎం.ఎ.అఫీజ్ వసీన్, న్యాయవాది ఎం.ఇస్మాయిల్ అహ్మద్, మహిళా సభ్యురాలుగా అమేరా నియమితులయ్యారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు కమిటీ పనిచేస్తోంది.

బీసీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రేష్మ



భువనగిరి టౌన్ : జాతీయ బీసీ సంఘం మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన రేష్మను నియమిస్తూ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య శనివారం నియామక ఉత్తర్వులు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రత్నపురం పద్మ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్డీవో

చౌటుప్పల్ టౌన్ : సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో ఈ నెల 17న నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో ఎస్.సూరజ్ కుమార్ కోరారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కలెక్టర్, రాచకొండ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో 30 ప్రైవేటు కంపెనీలు పాల్గొంటున్నాయని తెలిపారు. జాబ్ మేళాలో వివిధ రంగాలకు సంబంధించిన కంపెనీలు పాల్గొంటున్నాయని, 10వ తరగతి నుంచి డిగ్రీ, ఆపై చదువులు చదివిన యువత జాబ్‌మేళాలో పాల్గొనాలని కోరారు. జాబ్‌మేళాలో పాల్గొనే వారు విద్యార్హత పత్రాలు, రెండు పాస్‌ఫోటోలు, ఆధార్‌కార్డు, నివాస ధృవీకరణ పత్రాలను వెంట తెచ్చుకోవాలని సూచించారు. సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 17న ఉదయం 9గంటల నుంచి జాబ్‌మేళా ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆయన వెంట చౌటుప్పల్ తహసీల్దార్ షేక్ అహ్మద్ ఉన్నారు.



ఆర్డీవో సూరజ్ కుమార్




కుంతియాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న భిక్షమయ్యగౌడ్

కుంతియాను సన్మానించిన భిక్షమయ్యగౌడ్

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి రామచంద్ర కుంతియాను డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ శనివారం కలిసి సన్మానించారు. తుర్కపల్లి మండల నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయ్నన కలిశారు. ఆయన వెంట ఎంపీపీ బబ్బూరి రవీంద్రనాథ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ శంకర్‌నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఓయూ పరీక్షల విభాగం అదనపు కంట్రోలర్‌గా బుచ్చినర్సింహ

మోత్కూరు : మండలంలోని సదర్‌శాపురం గ్రామానికి చెందిన బుచ్చినర్సింహ ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం అదనపు కంట్రోలర్‌గా నియమితులయ్యారు. నియామకపత్రాన్ని శనివారం ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఎస్.రాంచంద్ర నుంచి అందుకున్నారు. ఈయన గతంలో గద్వాలలోని ఓయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా, ఇంజినీరింగ్ కళాశాల స్పెషల్ ఆఫీసర్‌గా పనిచేశారు. అమెరికాలోని అట్లాంటాలో రెండేళ్లు సిస్టమ్స్ అనాలసిస్‌గా పనిచేశారు. ఈయన మాజీ సమాచార హక్కు కమిషనర్ వర్ర వెంకటేశ్వర్లు సోదరుడు.



బుచ్చినర్సింహకు నియామకపత్రం అందిస్తున్న ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాంచంద్ర



కళ్యాణ వైభోగమే

నేడు వేల సంఖ్యలో వివాహాలు... అశ్విని నక్షత్రం మంచి ఘడియలు

ముస్తాబైన మండపాలు.. పురోహితులు, మేళాలకు గిరాకీ

కళకళలాడిన వస్త్ర, బంగారు ఆభరణాల దుకాణాలు

(నల్లగొండ కల్చరల్, యాదాద్రి, సూర్యాపేట కలెక్టరేట్)

శుభకర శ్రావణ మాసం... ఈ మాసమంతా శుభ ఘడియలు ఉండటంతో పెద్ద సంఖ్యలో వివాహాలు నిశ్చయమయ్యాయి. ఈనెల 13న ఆదివారం ఒక్క రోజే భారీగా పెళ్లిళ్లు జరగనున్నాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 18వేల వివాహాలు ఈ రోజున జరగనున్నట్లు పండితుల అంచనా. భువనగిరి జిల్లాలో మూడు వేల వరకు, సూర్యాపేట జిల్లా కేంద్రంలో సుమారు 350 వరకు వివాహాలు జరగనున్నాయి. ఈనెల 9, 11, 12వ తేదీల్లో కూడా మంచి మూహూర్తాలు ఉండటంతో వివాహాలు జరిగాయి. 13, 16, 17వ తేదీల్లో కూడా వివాహాలకు శుభ మూహూర్తాలు ఉన్నాయి. అయితే 13న ఆదివారం, అశ్విని నక్షత్రం కావడంతో అందరూ ఈ ముహుర్తానికే మొగ్గుచూపారు. మూడు నెలలుగా శుభ మూహూర్తాలకు అనుకూలమైన తిథులు లేవు. జూన్ 23న శ్రావణ మాసం ప్రారంభమైనప్పటికీ జూలై 26 నుంచి మాత్రమే పెళ్లిళ్లకు సుమూహూర్తాలు ఉన్నాయి. అయితే శ్రావణ పౌర్ణమి అనంతరం మూహూర్త బలాలు అధికంగా ఉండటంతో పెద్ద సంఖ్యలో వివాహాలు నిశ్చయమయ్యాయి. దీంతో మండపాలు, ఆభరణాలు, దుస్తులు, ఫొటో, వీడియోగ్రాఫర్లు, పురోహితులు, మంగళవాయిద్యాలు, వంట వారికి విపరీతంగా డిమాండ్ పెరిగింది.



మండపాలకు గిరాకీ

ఒకే రోజు వేల సంఖ్యలో పెళ్లిళ్లు ఉండటంతో మండపాల యజమానులు గతంలో కంటే అధిక రెట్టింపు అద్దె డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 800 వరకు కల్యాణ మండపాలు ఉన్నాయి. అందులో నల్లగొండ జిల్లాకు చెందిన 50 కల్యాణ మండపాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 25, సూర్యాపేట జిల్లా కేంద్రంలో 40 కల్యాణ మండపాలు ఉండగా, మిర్యాలగూడ, దేవరకొండ, కోదాడ, చౌటుప్పల్, నకిరేకల్, తుంగతుర్తి, మునుగోడు, చండూరు, మోత్కూరు, ఆలేరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, పోచంపల్లి, వలిగొండర తదితర ప్రాంతాల్లో 685 కల్యాణ మండపాలు ఉన్నాయి. ఈ మండపాలకు వాటి సామర్థ్యానికి తగినట్లు రూ.25వేల నుంచి రూ.75వేల వరకు అద్దె వసూలు చేస్తున్నారు. డిమాండ్ పెరగడంతో వాటి రేట్లు అధికమయ్యాయి. కల్యాణ వేదిక, అలంకరణకు పూల ధరలు రెట్టింపు అయ్యాయన్న ఉద్దేశంతో అలంకరణ చేసేవారు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు.

వాయిద్యాలు, పురోహితులకు డిమాండ్



వివాహం అనగానే సంపన్నుల నుంచి సామాన్యుల వరకు ఉన్న దాంట్లో ఆడంభరంగా చేయించాలని ముచ్చట పడుతుంటారు. ఆర్థిక స్థోమత లేకున్నా, అప్పులు చేసి మరీ పోటీ పడుతున్నారు. శుభ లేఖ నుంచి కల్యాణ మండపాలు, అలంకరణ ఫొటోలు, వీడియోలు, పురోహితుల నుంచి డిమాండ్ ఉన్నా వాయిద్యాలు ముఖ్యమైనవి. పెళ్లి జరుగుతుందంటే మండపాల్లో బాజభజంత్రీలు మోగాల్సిందే. కల్యాణతంతు మొత్తం మంగళవాయిద్యాల నడుమే జరుగుతుంది. బ్యాండ్‌మేళం వారికి డిమాండ్ పెరగడంతో రెండు మూడు కల్యాణాలు ఒప్పుకొని హాజరయ్యేలా సిబ్బందిని సమకూర్చుకున్నారు. అదే తీరిలో చార్జీలు వసూలు చేస్తున్నారు. మామూలు రోజుల్లో అయితే రూ.5వేల వరకు ఉండేది. ప్రస్తుతం అది రెట్టింపు అయింది. ఇక పురోహితులకు మంచి డిమాండ్ ఉంది. వివాహంలో అసలు ఘట్టం భోజనాలు. రుచికరమైన భోజనాలు తయారు చేయాలంటే చేయి తిరిగిన వంట మనుషులు అవసరం. వివాహాలు ఎక్కువగా ఉండడంతో వారి కొరత కూడా ఏర్పడింది.

మంచి ఘడియలు కావడంతో




ఆదివారం మంచి ఘడియలు కావడంతో ఎక్కువ ముహుర్తాలు పెట్టాం. శుభకార్యాలకు అశ్విని నక్షత్రం చాలా అనుకూలం. అందుకోసం ఎక్కువ మంది ఈ ముహూర్తాన్నే ఎంచుకున్నారు. ఈనెల 17 తర్వాత ముహుర్తాలు లేవు. సెప్టెంబర్ 21 తర్వాత మంచి రోజులు ఉన్నాయి. ఆదివారం కావడం ఎక్కువ వివాహాలకు కారణం.

● మంత్రమూర్తి ఆదిత్యమూర్తి, పురోహితుడు, సూర్యాపేట

ఫొటోలు, వీడియోగ్రాఫర్లదే వాహ

కల్యాణతంతును చిత్రీకరించి ఈ జ్ఞాపకాలను పదిలపరిచే ఫొటో, వీడియో గ్రాఫర్లకు డిమాండ్ పెరిగింది. పెళ్లిళ్ల ఒకే రోజు ఎక్కువగా జరుగుతుండటంతో ఫొటో, వీడియో గ్రాఫర్ల సిబ్బందిని సమకూర్చుకుని రెండు మూడు వివాహాలను చిత్రీకరించేందుకు ఒప్పుకున్నారు. గతంలో అయితే కేవలం ఫొటోలకే పరిమితమయ్యే వివాహాల్లో ప్రస్తుతం వీడియోలు, డ్రోన్ కెమెరాలు వంటి ఆధునిక పరికరాలను వినియోగిస్తున్నారు. అయితే ఫొటో, వీడియో గ్రాఫర్‌కు రూ.10వేలు చెల్లించే వారు. ప్రస్తుతం వాటికి డిమాండ్ ఉండటంతో రూ.20వేల వరకు చెల్లిస్తున్నారు.

బంగారం దుకాణాలు కళకళ



వివాహాల్లో ముఖ్యమైనవి బంగారు ఆభరణాలు. కల్యాణ సమయంలో ఒప్పుకున్న ప్రకారంగా బంగారు ఆభరణాలను తప్పనిసరిగా పెళ్లి కూతురు మెడలో అలంకరించాల్సిందే. బంగారం ధర కొద్దిగా పెరిగినప్పటికీ స్థోమతకు తగినట్లుగా బంగారాన్ని కొనుగోలు చేసి ఆభరణాలు చేయించారు. దీంతో బంగారు ఆభరణాల దుకాణాలు వ్యాపారాలతో బిజీగా మారాయి. అదేవిధంగా వస్త్ర దుకాణాల్లో సందడి పెరిగింది. బంధుమిత్రులతో వచ్చి నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తుండటంతో గిరాకీ పెరిగింది.

కిక్కిరిసిన జాతీయ రహదారులు

● వరుస సెలవులు, పెళ్లిళ్లతో వాహనాల రద్దీ

కేతేపల్లి, మాడ్గులపల్లి, యాదాద్రి, చౌటుప్పల్ రూరల్: నాలుగు రోజుల పాటు వరుస సెలవులు, వివాహాల నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జాతీయ రహదారులపై వాహనాల రద్దీ అధికమైంది. శనివారం నుంచి మంగళవారం వరకు వరుసగా పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు, పెళ్లిళ్లు ఉండడంతో హైదరాబాద్‌లో నివసించే ఆంధ్రా ప్రాంత ప్రజలు తమ స్వస్థలాలకు రోడ్డు మార్గాన పయనమయ్యారు. దీంతో శనివారం ఉదయం నుంచే 65వ నెంబరు జాతీయ రహదారిపై నల్లగొండ జిల్లా కొర్లపహాడ్ గ్రామ శివారులోని జీఎమ్మార్ టోల్‌ప్లాజా వాహనాలతో రద్దీగా మారింది. రద్దీకి అనుగుణంగా టోల్‌ప్లాజాలోని 12కౌంటర్లలో 7కౌంటర్లను విజయవాడ వైపు వెళ్లే వాహనాలకు కేటాయించారు. మిగిలిన ఐదు కౌంటర్ల నుంచి హైదరాబాద్ వైపు వాహనాలు వెళుతున్నాయి. హైదరాబాద్ వైపు వాహనాలు సైతం పెద్ద మొత్తంలోనే ఉండటంతో టోల్‌ప్లాజా ఎక్కువ సమయం పడుతోంది. అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై సైతం రద్దీ ఎక్కువగా ఉంది. మాడ్గులపల్లి టోల్‌ప్లాజా వద్ద దారులు తక్కువగా ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. యాదాద్రి జిల్లా జాతీయ రహదారి హైదరాబాద్-భూపాలపట్నం(163)పై వాహనాలు బారులు తీరాయి. జిల్లాలోని గూడూరు, చౌటుప్పల్ మండలం పంతంగి వద్దగల టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీకి తగినట్టుగా రుసుము వసూళ్లకు ఏర్పాట్లు లేకపోవడంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. టోల్ రుసుము చెల్లింపు కోసం వాహనాలు క్యూలో దాదాపు అరగంటపాటు నిరీక్షించాల్సివస్తోందని వాహనదారులు నిర్వాహకులపై అసహనం వ్యక్తం చేశారు. పంతంగి వద్ద 15గేట్లకు 9గేట్లు విజయవాడ వైపు వెళ్లే వాహనాలను మళ్లించారు. సాధారణ రద్దీ కంటే 6వేల వాహనాలు అదనంగా వెళ్లినట్లు జీఎంఆర్ సిబ్బంది తెలిపారు.




ఎన్‌హెచ్-163పై గూడూరు, నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై మాడ్గులపల్లి టోల్‌ప్లాజాల వద్ద వాహనాల రద్దీ




ఎన్‌హెచ్-65పై పంతంగి టోల్ ప్లాజా వద్ద బారులుతీరిన వాహనాలు

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.40 (అడుగులు)
(115.94 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 375 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 468 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 468 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 778.10 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 636.5 అడుగులు
ఇన్‌ఫ్లో : 1800 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 2.10 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20.2 అడుగులుగా నమోదైంది.


చనిపోయినా.. జీవిద్దాం

మనిషి సృష్టించినవాడిని బ్రహ్మ అంటున్నాం..
చావును అమలు చేసే వాడిని యముడు అంటున్నాం..
మరి ఆ చావును వాయిదా వేయించే వాడిని ఏమనాలి..
బ్రహ్మ రాతను తిరగరాస్తున్న వారే అపరబ్రహ్మలు.

ఇదం శరీరం పరోపకార్థం : శంకరాచార్య
నా మరణం మరో జీవితానికి ప్రారంభం : టీఎస్.ఎలియట్

● అవయవదానంతో ఇతరులకు ఆయుష్షు
● జిల్లాలో 200 మంది అవయవదాతలు
● అవయవదానంపై అవగాహన కల్పిస్తున్న జీవన్‌ధాన్
● నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవం

(నార్కట్‌పల్లి, కలెక్టరేట్-సూర్యాపేట)



ఆత్మకు చావులేదన్నది భగవంతుని ఉపదేశం.. అవయవానికి చావులేదంటుంది నేటి సైన్స్ సమాజం. మనం మరణించినా మన ఉనికి ఈ విశ్వంపై ఉంటూనే ఉంది. మనశ్వాస ఆగిపోయినా మరొకరికి ఊపిరవుతూనే ఉంటుంది. మనం కానరాని లోకాలకు వెళ్లినా మనకళ్లు ఈ లోకాన్ని చూస్తూనే ఉంటాయి. మన గుండె మరొకరికి హృదయస్పందన కలిగిస్తుంది. ఇదెలా అంటే ఒక్క అవయవదానంతో మాత్రమే. శివుని నేత్రాలనుంచి రుధిరధారలు కారుతుంటే తన కంటిని అమర్చిన భక్త కన్నప్ప పురాణచరిత్ర ఓ ఇతిహాసమే అయినా ఇందులోనూ అవయవదాన పరమార్థమే దాగి ఉంది. గజేంద్రుని శిరస్సుతో వినాయకుడు పునరుజ్జీవితుడైన ఘట్టంలోనూ అవయవదానమే కీలకమైంది. అంటే అవయవదాన ఆవశ్యకత ఇతిహాసాలనుంచే మొదలైంది. ఎన్నాళ్లు బతుకుతామో తెలియదు... కాలి బూడిదయ్యే కన్నా... అవయవదానంచేసి మరికొన్నేళ్లు బతికే అజరామరత్వాన్ని అందుకోండి.


అవయవాల కోసం..

శరీరంలో ఏదైనా అవయవం అనారోగ్యానికి గురై మార్పిడి చేయాల్సి వస్తే సంబంధిత పత్రాలతో జీవన్‌దాన్ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ వ్యవస్థతోపాటు నిమ్స్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలోనూ నేరుగా సంప్రదించి పేరు నమోదు చేసుకోవచ్చు. అదేవిధంగా జీవన్‌దాన్‌కు అనుసంధానమైన ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ నమోదు చేసుకుంటారు. అవయవాలు అవసరమైన వారికి ఆయా ఆస్పత్రుల్లో ఆపరేషన్లు నిర్వహిస్తారు.

జీవన్‌ధాన్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

అవయవదానం అనేది నేటిరోజుల్లో అత్యవసర పరిస్థితి. దేశంలో అనేక మంది వివిధ రోగాలతో అవయవాలు కోల్పోయి అవి పనిచేయక నానా ఇబ్బందులుపడుతున్నారు. అలాంటి వారికి ఏమందులు ప్రాణం పోయవు. అవయవదానంచేసే దాతలు మాత్రమే వారికి ప్రాణాలు పోయగలరు. అవయవదాన ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వం జీవన్‌ధాన్ అనే కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. జీవన్‌ధాన్ ద్వారా ఎవరైనా ప్రమాదానికి గురై బ్రెయిన్‌డెడ్‌తో చనిపోతే వారి అవయవాలు సేకరించి మృత్యువుతో పోరాడే వారికి అమర్చి వారికి పునరుజ్జీవం ఇవ్వడం. అందుకోసం ప్రభుత్వం దాదాపు 29 ప్రైవేటు, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో జీవన్‌ధాన్ విభాగాలు ఏర్పాటు చేసింది. సంస్థ ఆధ్వర్యంలో అవయవదానంపై ప్రజల్లో చైతన్యం తీసుకవస్తున్నారు. జీవన్‌దాన్ కోసం నిమ్స్‌లో నోడల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనికి డీఎంఈ చైర్మన్‌గా, నిమ్స్ డైరెక్టర్ కో చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. గాంధీ, ఉస్మానియా ఆస్పతి వర్గాలకు కూడా ఇందులో భాగస్వామ్యం ఉంది. పలు అవయవాలకు సంబంధించి కమిటీలు ఉంటాయి.

ఏఏ అవయవాలు తీసుకుంటారు



లివర్, కిడ్నీ, పాన్‌క్రియా, గుండె, కార్నియా(కంటిలో పొర), బోన్‌మ్యారో, కార్టిలేజ్, చర్మం, కాండ్రోసెల్స్, ట్రాన్స్‌ప్లాంట్, అవయవాల అవసరాన్ని బట్టి దాతనుంచి సేకరిస్తారు.

ఎవరు చేయవచ్చు

అవయవాలు దానం చేయడానికి వయస్సుతో సంబంధం లేదు. అవయవాలతోపాటు దేహాన్ని కూడా మెడికల్ కళాశాలకు అప్పగిస్తారు. ఇటీవలే విరసం వ్యవస్థాపకుల్లో ఒకరైన చలసాని ప్రసాద్ తన దేహాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించారు. తెలంగాణ ప్రముఖ కవి కాలోజీ నారాయణరావు వరంగల్ ఆస్పత్రికి తన దేహాన్ని అప్పగించారు.

ఎవరి నుంచి సేకరిస్తారు

బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తినుంచి అవయవాలను సేకరిస్తారు. మొదడు నుంచి ఎలాంటి సహాయం శరీరానికి అందకుండా కేవలం వైద్యుల సహాయంతో మనిషి నిర్జీవంగా ఉన్న వ్యక్తినుంచి మాత్రమే అవయవాలు సేకరిస్తారు. కుటుంబీకుల అనుమతి తప్పనిసరి. సేకరించిన అవయవాలను నమోదు చేసుకున్న వారికి అమర్చుతారు.

ఉమ్మడి జిల్లాలో 216 మంది అవయవదాతలు


ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు 216 మంది అవయవదానం చేసేందుకు అంగీకారం తెలిపారు. వివిధ స్వచ్ఛందసంస్థల సహకారంతో వారు మరణానంతరం వారి అవయవాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపారు. ఇటీవల సూర్యాపేటలో స్పందన సేవా సంస్థ ఆధ్వర్యంలో గుండా వెంకటనర్సయ్య కుటుంబసభ్యులు అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఆయన వికలాంగుడు అయినప్పటికీ మరణానంతరం మరొకరికి ఉపయోగపడాలనే సంకల్పంతో ఆయనతోపాటు భార్య శాంతి, తల్లి కౌసల్య, కుమారుడు ప్రవీణ్‌కుమార్, కోడలు సరితలను ఒప్పించి అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చారు. అంతేకాకుండా సూర్యాపేట జిల్లాలో అవయవదానం చేసేందుకు అంగీకారం తెలిపిన వారిలో ఇప్పటికి 12 మంది వ్యక్తులు మరణించగా వారి దేహాలను వైద్యకళాశాలకు అప్పగించారు. ఇటీవల 2014లో గాలి రామచంద్రయ్య, 2015లో అతని భార్య అనంతలక్ష్మితోపాటు, 2016లో కూన రాములు, జయమ్మ దేహాలను వైద్యకళాశాలకు అప్పగించారు.

పది మందికి జీవితం.....

మనం మరణించినా మరో పది మందికి ప్రాణదానం చేసే భాగ్యాన్ని ఆధునిక వైద్యశాస్త్రం కల్పిస్తోంది. ముఖ్యంగా విపత్కర పరిస్థితుల్లో ఉన్న వారికి మనంచేసే దేహదానం ఎంతోమందికి జీవితాన్ని ఇస్తుంది. మనం మరణించాక కూడా పదిమందికి ప్రాణదానం చేయడం అనేది సామాన్యమైన విషయం కాదు. మనిషి మరణించిన తర్వాత 3నుంచి 6 గంటల లోపు దేహాన్ని అప్పగిస్తే ముఖ్య భాగాలతో పది మందికి ప్రాణం పోసే అవకాశం ఉంది. ముఖ్యంగా గుండె, ఊపిరితిత్తులు, నేత్రాలు, మూత్రపిండాలు, కాలేయం ఇలా వివిధ అవయవాలు పది మందికి అమర్చి వారికి ప్రాణం పోస్తారు.

దేశంలోనే రాష్ట్రం ఆదర్శం

అవయవదానం విషయంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది. ఎవరికైనా అవయవ మార్పిడి అవసరమైతే లక్షల్లో ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా డబ్బులు లేకుండా అవయవ మార్పిడి కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీంతో రాష్ట్రంలోని పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.



అవయవదానం గొప్పది



అన్నిదానాల్లో కన్నా అవయవదానం గొప్పది. మరణం తర్వాత కూడా చిరంజీవులుగా నిలిచిపోవాలంటే అవయవదానం ముఖ్యం. అవయవదానంతో మరణానంతరం మీకళ్లు ఇతరులకు చూపునిస్తాయి. మరెందరికో గుండె చప్పుడునిస్తుంది. మనిషి మరణించాక పునర్జన్మ ఉంటుందో లేదో తెలియదు కానీ అవయవదానంతో మరొకరికి ప్రాణం నిలబెట్టవచ్చు. అవయవదానంపై ఆసక్తి ఉన్న వారు సెల్:9948536069ను సంప్రదించాలి.

వి.వి.రామయ్య, శరీర అవయవదాన సంఘం అధ్యక్షుడు, సూర్యాపేట

నా కొడుకు బతికే ఉన్నాడనుకుంటున్నా



ఈ ప్రపంచంలో అన్ని దానాల కన్నా అవయవదానం మహా గొప్పది. మనం మరణించినా మరొకరి బతుకుకి ఉపయోగపడే అవయవదానంలో ఉన్న తృప్తి మరేదానంలో ఉండదు. ప్రమాదవశాత్తు నా కుమారుడు బొక్క సంతోశ్‌రెడ్డి మృతిచెందినా అతని కార్నియా దానం చేయడంవల్ల నా కొడుకు బతికే ఉన్నాడన్న ఆనందం నాలో ఇప్పటికీ ఉంది. ప్రతీ ఒక్కరు అవయవదానం చేయాలని వీలుదొరికిన ప్రతీ వేదికలో ప్రచారం చేస్తున్నానని భూపాల్‌రెడ్డి అన్నారు.

బొక్క భూపాల్‌రెడ్డి, సర్పంచ్ ఎం.ఎడవల్లి

మరొకరికి ఉపయోగపడాలని

జీవించి ఉన్నన్ని రోజులు వేరొకరికి సాయం చేశామో లేదో కానీ మరణానంతరం అయినా మరొకరికి ఉపయోగపడాలని అవయవదానం చేసేందుకు అంగీకారం తెలిపాం. నాతోపాటు మాకుటుంబ సభ్యులందరం అవయవదానం చేసేందుకు అంగీకరించాం. ప్రతివ్యక్తి మరొకరికి ఉపయోగపడేందుకు ప్రయత్నించాలి. 2006లో మాతండ్రి రామనర్సయ్య మరణిస్తే ఆయన నేత్రాలను దానంచేశాం. ఇప్పటికైనా ప్రతిఒక్కరు ఆలోచించి అవయవదానం ప్రాముఖ్యతను గుర్తించి అవయవదానం చేసేందుకు ముందుకు రావాలి.

గుండా వెంకటనర్సయ్య అవయవదాత, సూర్యాపేట

దినఫలాలు




అదృష్టసంఖ్యలు: 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆంధ్రజ్యోతి
andhrajyothisnpur
@gmail.com
9
చౌటుప్పల్
యాదాద్రి భువనగిరి ● ఆదివారం 13 ఆగస్టు 2017
చౌటుప్పల్ ● సంస్థాన్‌నారాయణపురం ● రామన్నపేట ● వలిగొండ ● భూదాన్‌పోచంపల్లి

పరిశ్రమ నిర్మాణం నిలిపి వేయాలని ఎమ్మెల్యేకు వినతి

చౌటుప్పల్ రూరల్: ఎస్.లింగోటం పరిధిలో నిర్మించనున్న వీణ కెమికల్ పరిశ్రమ అనుమతులను నిలిపి వేయాలని ఎస్. లింగోటం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ, హెచ్‌ఎండీఏ అనుమతులు లేకుండానే వీణ పరిశ్రమను నిర్మిస్తున్నారని ఆరోపించారు. తప్పుడు ధృవపత్రాలను సృష్టించి పరిశ్రమ నిర్మాణం చేపట్టారన్నారు. తక్షణమే నిర్మాణాన్ని నిలిపి వేయాలన్నారు. కార్యక్రమంలో డిల్లీ మాధవ రెడ్డి, పిట్టల శంకరయ్య, బాతరాజు లింగస్వామి, బొడిగె ఆనంద్, లగ్గోని శివ శంకర్, ఉప్పు వీరయ్య, గంగాపురం రాజశేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

శ్రమదానంతో ప్రభుత్వం కళ్లు తెరిపించాం

●యువతెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి



మురికి కాల్వల్లో చెత్తను తొలగించి బ్లీచింగ్ చల్లుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి

భూదాన్‌పోచంపల్లి: భువనగిరి నియోజకవర్గం వ్యాప్తంగా 62 గ్రామాల్లో యువతెలంగాణ ఆధ్వర్యంలో శనివారం శ్రమదానం చేసి నిద్రపోతున్న ప్రభుత్వం కళ్ల తెరిపించామని, ఇకనుంచైనా గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని యువతెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో యువతెలంగాణ ఆధ్వర్యంలో ఊరూ-వాడ శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కాలనీల్లో అపరిశుభ్రంగా ఉన్న డ్రైనేజీలోని చెత్తను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ చల్లి, రోడ్లను శుభ్రపరిచడం లాంటి శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిట్టా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ పోచంపల్లిని దత్తత తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్న ఎమ్మెల్యే ఎక్కడ పోయాయన్నారు. కేవలం ఆర్భాటపు ప్రకటనలకే పరిమితమైన ఎమ్మెల్యే ఇప్పటికైనా పోచంపల్లిని గ్రామీణ పర్యాటక కేంద్రంగా ఎంతో అభివృద్ధి పర్చాలని, విదేశీయులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దాలని కోరారు. చేనేతకు పుట్టినిల్లుగా పేరొందిన పోచంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో యువతెలంగాణ మండల కన్వీనర్ బండారు ప్రకాష్‌రెడ్డి, నాయకులు ఎలగందుల సత్యం, నూకల అశోక్, మసనం యాదమ్మ, జోగు శ్రీను, కొమ్మన బాల్‌నర్సింహ, కొంగరి రాజు, వంగూరి స్వామి, ముద్దం సత్యం, సత్యపాల్‌రెడ్డి, పగిల్ల విష్ణువర్ధన్‌రెడ్డి, గోడల్ల నర్సింహ, నక్క శ్రీనివాస్‌రెడ్డి, ఉడుగు విజయ్, రామిడి యాదిరెడ్డి, వంగేటి జంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కోట రమణారెడ్డి, కొమ్ము బాను, మహేష్ పాల్గొన్నారు.

మన ఊరు-మన బాధ్యతకు విశేష స్పందన

వలిగొండ: అంతర్జాతీయయువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి చేపట్టిన మన ఊరు మన బాధ్యతకు మండలంలోని ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. స్థానిక 3,4,5వార్డుల్లో అపరిశుభ్రత, అస్తవ్యస్తమైన డ్రైనేజీ, ఇళ్ల నడుమ కంప చెట్లతో నివసిస్తున్న కాలనీ వాసులకు యువ తెలంగాణ శ్రమదానంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యువ తెలంగాణ నాయకులు చిలుగూరి నర్సిరెడ్డి, గొల్లు శ్రీను, నానచర్ల రమేష్, కంకల శ్రీను, అబ్దుల్ సమద్, కొండూరు సత్తయ్య, సుదర్శన్, లగ్గోని వెంకటేశం పాల్గొన్నారు.

ఆదర్శయూత్ ఆధ్వర్యంలో హరితహారం



మొక్కలు నాటుతున్న ఆదర్శ యూత్ సభ్యులు

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ మండల కేంద్రంలోని బంగారిగడ్డలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యువజన దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు చేకూరి వెంకటేష్ గౌడ్, వికాస్, వంశీ, రంజిత్, ప్రశాంత్, శివ గౌడ్, శేఖర్, ఉదయ్, సుజన్, జయంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీహెచ్‌సీ మరమ్మతులకు రూ.5లక్షల నిధులు

వలిగొండ: మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం భవన మరమ్మతులకై భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సీడీఎఫ్ నిధుల నుంచి రూ. 5లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ తెలిపారు. సోమవారం నుంచి పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్యే కూసుకుంట్ల



విద్యానగర్ కాలనీలోని రోడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ టౌన్: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌మండల కేంద్రంలోని విద్యానగర్ కాలనీ, పద్మశాలి కాలనీల్లో శనివారం ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి పర్యటించారు. విద్యానగర్‌లో నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయా కాలనీలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నానని ఆయన అన్నారు. పట్టణంలోని వీధులన్ని సీసీ రోడ్లుగా మారుస్తానని, ప్రజలకు మెరుగైన వాతావరణం కల్పిస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఎం.దయాకర చారి, నాయకులు చింతల దామోదర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు మల్లేష్ గౌడ్, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, ఆరుట్ల శంకర్, పాక చిరంజీవి, డిల్లీ శంకర్‌రెడ్డి, ఎండి బాబా షరీఫ్, బొడిగె ఆనంద్‌గౌడ్, జటంగి కృష్ణ, డిల్లీమాధవ రెడ్డి, గోశిక రవి, ఊదరి నర్సింహ, ఎ.ప్రతాప రెడ్డి, సలీం పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల, ఆసుపత్రి తనిఖీ

మండల కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్లప్రభాకర్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే ఆరా తీశారు. విద్యార్థినుల వినతి మేరకు నీటి సరఫరాను మెరుగు పరుస్తానని, పాఠశాల భవనం మీద సింతటిక్‌ట్యాంక్‌లను ఏర్పాటు చేసి బాత్‌రూంలు, మరుగుదొడ్లకు నల్లాల ద్వారా నీరు వచ్చే విధంగా ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థినులకు అవసరమైన మంచాలను సమకూరుస్తానని ఆయన అన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు అందుతున్న వైద్యసేవలను సమీక్షించారు. వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆయనసూచించారు. వైద్యులు చిన్నచిన్న విషయాలకు గొడవ పడకూడదని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెచ్చిపరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమాల్లో పాఠశాల ప్రిన్సిపాల్ రాధారాణి, జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఎం.దయాకర చారి, నాయకులు చింతల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.



రోగుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

టీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి



నూతన కమిటీకి నియామకపత్రాన్నిఅందజేస్తున్న లక్ష్మయ్య

సంస్థాన్‌నారాయణపురం: పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య కోరారు. మండలంలోని సర్వేల్ గ్రామంలో శనివారం టీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ ఎన్నికలు నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా వీరమళ్ల జంగయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సిలువేరు బిక్షపతి, వరికుప్పల శ్రీను, కట్టెల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా ఈ సం యాదయ్య, సహాయకార్యదర్శిగా సికిలంమెట్ల గణేష్, వరికుప్పల రమేష్, ఎల్లంకి వెంకటయ్య, కోశాధికారిగా సుక్క నర్సింహ, ఈసం మల్లేష్, కార్యవర్గసభ్యులుగా దొంతుల నర్సింహ, శ్రీరామోజి కృష్ణమాచారి, మొగిలిపాక రఘుపతి, కొలను సాయి ప్రతాప్, కట్టెల రామస్వామి, సుక్క ముత్యాలు, ముత్యా రాంరెడ్డి, వీరమళ్ల జంగయ్య, చిలుకరాజు బుగ్గయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు జంగయ్య మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కూసుకుంట్ల సత్తిరెడ్డి, కత్తుల లక్ష్మయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం మండలాల వినియోగదారులు ఈనెల 10నుంచి11వరకు బుకింగ్ చేసుకున్నా వారికి శనివారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి - జయ జానకి నాయక
శ్రీనివాస - ఫిదా
భూదాన్‌పోచంపల్లి
సాయిరాం : నక్షత్రం

పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారోత్సవం

చౌటుప్పల్ రూరల్: కొయ్యలగూడెం పద్మశాలి సంఘం ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. అధ్యక్షుడిగా గడ్డం సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కొలను ముత్యాలు, ప్రధాన కార్యదర్శిగా పొట్టబత్తిని బాలగోపాల్, సహాయ కార్యదర్శిగా జెల్ల శ్రీనివాస్, కోశాధికారి చిలువేరు భాస్కర్, సభ్యులుగా గడ్డం భిక్షపతి, వర్కాల కిష్టయ్య, వడ్డేపల్లి పాండు, భీమనపల్లి నర్సింహులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాచర్ల కృష్ణ, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.




ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

వ్యవసాయ రంగానికి పెద్దపీట

●రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సామేల్


శాలిగౌరారం: తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ మందుల సామేల్ అన్నారు. శాలిగౌరారం మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యంతో వెనుక బడిన తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుంచడానికి సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారన్నారు.

కళావిహీనంగా పుష్కరఘాట్లు



ఉమ్మడి దామరచర్ల మండలం కృష్ణాపరివాహక ప్రాంతంలో అడవిదేవులపల్లిలో 1, ముదిమాణిక్యంలో 1, ఇర్కిగూడెంలో 1, కృష్ణా-మూసీ నదుల సంగమ ప్రాంతమైన వాడపల్లిలో ఎనిమిది ఘాట్లు, రోడ్లను సుమారు రూ.25కోట్ల వ్యయంతో భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించింది. కోట్లాది రూపాయలతో నిర్మించిన పుష్కర ఘాట్లు పలుచోట్ల నెర్రలు బారాయి. వాడపల్లిలోని లక్ష్మీనర్సింహస్వామి ఘాట్‌కు ఏర్పాటు చేసిన పైపులు దుండగులు ఎత్తుకెళ్లారు. మెట్లరేవు ఘాట్, పాత పోలీస్‌స్టేషన్ రోడ్డు ఘాట్, ముదిరాజ్‌ఘాట్, పాత సీసీరోడ్డు ఘాట్, అయ్యప్ప ఘాట్‌లు మట్టితో నిండి కళావిహీనంగా కనిపిస్తున్నాయి. అడవి దేవులపల్లి, ముదిమాణిక్యం పుష్కరఘాట్ వద్ద చెత్తాచెదారం పేరుకుపోయింది.

మాయమైన మరుగుదొడ్లు




వాడపల్లిలో పుష్కరస్నానానికి నిత్యం 6లక్షల మంది భక్తులు వస్తారనే అంచనాతో వారి సౌకర్యార్థం 11ఘాట్ల వద్ద పెద్దఎత్తున తాత్కాలిక, శాశ్వత మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు. నాసిరకం పనుల కారణంగా ఓ పక్క పుష్కరాలు జరుగుతుండగానే కొన్ని శిథిలమయ్యాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రస్తుతం చాలావరకు ఆనవాళ్లు లేకుండా పోయాయి. స్థానికులు మరుగుదొడ్లను కూల గొట్టి సిమెంట్ ఇటుకలు, పైకప్పు, డోర్లను ఎత్తుకెళ్లారు. మంచినీటి నల్లాలు, పైపులు చోరీకి గురయ్యాయి.

స్వాగత తోరణాలు వెలవెల





పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు స్వాగతం పలికేందుకు ఘాట్ల వద్ద దాతల సహకారంతో ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు, స్వాగత తోరణాలు వెలవెలబోతున్నాయి. దామరచర్ల మండలం లక్ష్మీపురంఘాట్, ముదిరాజ్‌ఘాట్, అయ్యప్పఘాట్‌ల వద్ద బోర్డులు శిథిలావస్థకు చేరుకొన్నాయి. వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ప్రజల సౌకర్యార్థం కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన పుష్కర పనులు యేడాదికే శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారుల తీరుపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకుని ఘాట్ల వద్ద నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కళ తప్పిన మట్టపల్లి క్షేత్రం



కృష్ణా పుష్కరాలతో భక్తులతో కళకళాడిన మట్టపల్లిక్షేత్రంలో పార్కింగ్ స్థలాలు, మరుగుదొడ్లు, మంచినీటి ట్యాంకులు శిథిలావస్థకు చేరి అద్వానంగా మారింది. బలకట్టు నడుస్తున్నా.. భక్తుల తాకిడి పెద్దగా లేదు. ఈ క్షేత్రంలో ఉన్న మూడు ఘాట్లు బురదమయం గా మారాయి. వీఐపీ ఘాట్ నుంచి కల్యాణ మండపం వరకు స్వామివారి దర్శనం క్యూలైన్ తొలగించారు. నీడకోసం వేస్తున్న షెడ్ల కూడా ధ్వంసమ య్యాయి. పుష్క రాలతో కళకళలాడిన మట్టపల్లి క్షేత్రం నేడు మురకి కుప్పలతో చీకటి బంధం నడుమ భక్తులకు పుష్కర ఘాట్లు దర్శన మిస్తున్నాయి.






మట్టితో నిండిపోయిన దామరచర్లలోని అయ్యప్పఘాట్



గడ్డితో నిండిన దామరచర్లలోని పాతపోలీస్‌స్టేషన్‌ఘాట్



దేవరకొండ కాచరాజుపల్లి వద్ద ధ్వంసమైన కుళాయిలు

ఆంధ్రజ్యోతి పరిశీలన

ఏడాదికే.. అధ్వానం

- నిరుపయోగంగా పుష్కర ఘాట్లు
- ఆలయాల వద్ద ఘాట్ల పరిస్థితీ అంతే..
- కోట్లు వెచ్చించిన నిర్మాణాలు కనుమరుగు
- అంత్య పుష్కరాలపై స్పష్టత కరువు

(నల్లగొండ/కనగల్/పీఏపల్లి/నేరేడుగొమ్ము/దామరచర్ల/మఠంపల్లిరూరల్/పాలకవీడు/పెద్దవూర)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్వహించిన కృష్ణా పుష్కరాలకు ఏడాది పూర్తయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కృష్ణానదీ తీరంలో కోట్లు వెచ్చించి ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్లు ప్రస్తుతం అధ్వాన స్థితికి చేరాయి. పలుచోట్ల నిర్మించిన మరుగుదొడ్లు, తాగునీటి నల్లాలు ధ్వంసమయ్యాయి. కొన్ని ఘాట్ల వద్ద ఏర్పాటు చేసిన లైట్లు, రక్షణ కంచెను ఎత్తికెళ్లారు. ఇదిలా ఉండగా, శనివారంతో కృష్ణా పుష్కరాలు ఏడాది పూర్తి చేసుకోగా, అంత్య పుష్కరాలపై ప్రభుత్వం నుంచి స్పష్టత కనిపించడం లేదు. పుష్కర ఘాట్ల పరిస్థితిపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం



పానగల్లులోని ఛాయాసోమేశ్వరాలయం ఘాట్

కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన పుష్కర ఘాట్లు ఏడాదికే అధ్వాన స్థితికి చేరిపోయాయి. కృష్ణమ్మ పుష్కరాలకు శనివారంతో ఏడాది పూర్తయిన విషయం తెలిసిందే. అయితే గోదావరి పుష్కరాలకు సంబంధించి ఏడాది తర్వాత అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాష్ట్రాల్లోని గోదావరి తీరంలో అంత్య పుష్కరాలను నిర్వహించారు. అయితే కృష్ణా పుష్కరాల విషయంలో మాత్రం అంత్య పుష్కరాలపై స్పష్టత కరువైంది. కొందరు వేద పండితులు ఈనెల 23లోపు లేదా సెప్టెంబర్ 12లోపు అంత్య పుష్కరాలు ఉంటాయని, కృష్ణాజలాల్లో భక్తులు పుణ్యస్నానం ఆచరించవచ్చని పేర్కొంటుండగా, అసలు కృష్ణా పుష్కరాల్లో అంత్య పుష్కరాలు ఉన్న దాఖలాలు లేవంటూ మరి కొందరు వేద పండితులు స్పష్టం చేస్తున్నారు. ఇక తెలంగాణ ప్రభుత్వంతోపాటు అధికార యంత్రాంగం సైతం అసలు అంత్య పుష్కరాలు ఉన్నాయా.. ఉంటే ఎప్పుడు నిర్వహిస్తారు. లేకపోతే లేవని చెబితే భక్తుల్లో గందరగోళం తగ్గే అవకాశాలున్నాయి. కానీ, ప్రభుత్వం నుంచి సమాధానం కరువైంది. ఇదిలా ఉంటే గతేడాది ఆగస్టులో 12 నుంచి 23వరకు పుష్కరాలు నిర్వహించారు. ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో 127 కిలోమీటర్ల మేర కృష్ణానది పరివాహక ప్రాంతంలోని చారిత్రాత్మకమైన ప్రదేశాలు, దేవాలయాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 28పుష్కర ఘాట్లలో స్నానాలు ఆచరించిన విషయం తెలిసిందే. పీఏపల్లి మండలంతో పాటు నాగార్జునసాగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన రెండు మూడు పుష్కరఘాట్లలో నీళ్లులేక వెలవెలబోయిన విష యం తెలిసిందే. అప్పటి ఉమ్మడి జిల్లాలోని చందంపేట, పీఏపల్లి, పెద్దవూర, దామరచర్ల, మట్టంపల్లి, నేరేడుచర్ల, మేళ్లచెరువు, నల్లగొండ, కనగల్ మండలాల్లో పుష్కరఘాట్లను ఏర్పాటు చేసిన విషయం విధితమే. కనగల్ మండ లంలోని దర్వేశిపురం, వాగులో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్లకు పుష్కరాలు ప్రారంభ మైన నాలుగు రోజులు తర్వాత కృష్ణాజలాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. దర్వేశిపురం గ్రామానికి జనం పోటెత్తగా కనగల్ వాగులో ఏర్పాటు చేసిన పుష్కర ఘాట్‌కు భక్తులు లేక వెలవెల బోవడంతో అప్పట్లో ఆ ఘాట్ ఏర్పాట్లపై విమర్శలు వచ్చాయి.



కనగల్‌వాగు బ్రిడ్జి వద్ద గల పుష్కరఘాట్

అప్పుడే అధ్వాన్నమైన నిర్మాణాలు

కోట్ల రూపాయలు వెచ్చించి చేపట్టిన నిర్మాణాలు అధ్వాన స్థితికి చేరాయి. నల్లగొండలోని కనగల్ ఛాయాసోమేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన ఘాట్ నిర్మాణంపై అప్పట్లో విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. ఉన్న పనులనే సరిదిద్ది ఘాట్‌గా చూపించారని భక్తుల నుంచి ఆరోపణలు వచ్చాయి. ప్రస్తుతం మరుగుదొడ్లకు డోర్లులేవు. అదే విధంగా గుడికి వచ్చే భక్తుల కోసం కొలనులో నీటి నిల్వలు లేకుండా పోతున్నాయి. మంచినీటి కోసం ఏర్పాటు చేసిన నిర్మాణాలు కూడా కానరాని పరిస్థితులు ఉన్నాయి. ఇక కనగల్ మండలంలో ఏర్పాటు చేసిన నిర్మాణాలు అద్వాన్న స్థితిలో ఉన్నాయి. 28ఘాట్లలో ప్రధానంగా దేవాలయాల ప్రాంతం వద్ద ఘాట్లనైనా పరిరక్షించినట్లయితే ప్రజలకు, భక్తులకు ఎంతగానో ఉపయోగం ఉండేది. కానీ, ఆ వైపుగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవడంలేదు. దీంతో కోట్ల రూపాయలు వచ్చించి చేపట్టిన నిర్మాణాలన్నీ నామరూపం లేకుండాపోయిన పరిస్థితి ఉంది. రోడ్ల నిర్మాణాలు, కల్వర్టులు, ట్యాంక్‌లు, మంచినీటి పథకాల పైప్‌లైన్‌లు దెబ్బతిన్నాయి. నిర్మాణాలను కాపాడినట్లయితే దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎంతగానో ఉపయోగం ఉండేది. కానీ, అందుకు అనుగుణంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




చింతలపాలెంలో..



అడవిదేవులపల్లిలో రేకుల షెడ్డు

కోట్ల వ్యయం వృథా..

కృష్ణా పుష్కరాలకోసం గతేడాది ప్రభుత్వం ఆర్భాటంగా దేవరకొండ డివిజన్ కాచరాజు పల్లి, పెద్దమునిగల్, అజ్మాపురం గ్రామాల్లో రూ.300కోట్లతో పుష్కర ఘాట్లు ఏర్పాటు చేసింది. కృష్ణా పుష్కరాల సంభరాలు ముగిసి సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఘాట్లు నిరుపయోగంగా మారడంతోపాటు భక్తులకోసం నిర్మించిన మరుగుదొడ్లు, మంచినీటి ట్యాంక్‌లు శిథిలావస్థకు చేరుకున్నాయి. భక్తులకు పుష్కర శోభ కనిపించడంలేదు. కోట్లాది రూపాయలతో తెలంగాణ ప్రభుత్వం ఆర్భాటంగా కృష్ణా పుష్కరాలు నిర్వహించినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పుష్కరాల కోసం ఏర్పాటు చేసిన ట్యాంక్‌లు, తాగునీటి నల్లాలు నిరుపయోగంగా మారాయి. పుష్కరాలు ముగియగానే వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పుష్కరాల సమయంలో ఆర్భాటంగా పనులు నిర్వహించినప్పటికీ నిరుపయోగంగా మారాయి. పెద్దమునిగల్‌లో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ నిరుపయోగంగా మారింది. కాచరాజుపల్లిలో మరుగుదొడ్ల ఆనవాళ్లు కూడా కనిపించడం లేదు. అజ్మా పురంలో పుష్కర ఘాట్లు శిథిలావస్థలో ఉన్నాయి. పుష్కరాల పుణ్యమా అని పెద్దమునిగల్, కాచరాజుపల్లి, అజ్మాపురం గ్రామాలకు రోడ్డు సౌకర్యం మెరుగుపడింది కానీ సౌకర్యాలు లేవు.



అడవిదేవులపల్లిలో మరుగుదొడ్ల దుస్థితి

గాలికి వదిలేసిన పుష్కరఘాట్



పాలకవీడు మండలంలోని మహంకాళిగూడెం వద్ద నిర్మించిన మహంకాళి పుష్కరఘాట్‌ను గాలికి వదిలివేశారు. పుష్కరఘాట్ వద్ద నిర్మించిన మరుగుదొడ్లు, మూత్రశాలలు, సీసీరోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. గతేడాది వరదలు వచ్చినప్పుడు నీరు పైవరకు వచ్చాయి. వరద నీటికి మెట్లు కూడా శుభ్రం చేయకపోవడంతో ఆ అధ్వా నంగా తయారైంది. మరుగుదొడ్లు పూర్తిగా ధ్వంసమ య్యాయి. గత పుష్కరాల్లో కాకుండా 12ఏళ్ల క్రితం నిర్మించిన పుష్కరఘాట్ మాత్రం అలానే ఉంది. గతేడాది నిర్మించిన అన్ని పనులు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది కలెక్టర్ బోటింగ్ ప్రాంతం ఏర్పాటు చేస్తామని, ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా మారుస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదు.

ధ్వంసమైన కట్టడాలు


గతేడాది ఆగస్టులో కృష్ణా పుష్కరాలు రావడంతో భక్తుల సౌకర్యార్థం సుమారు రూ.కోటితో నిర్మించిన పుష్కర ఘాట్ నిర్మాణాలు ధ్వంసమయ్యాయి. తాగునీటి కోసం నిర్మించిన కులాయిలు పూర్తిగా ధ్వంసం చేసి వాటి పైపులను, టైల్స్‌ను. మరుగుదొడ్ల పైకప్పు రేకులను దుండగులు ఎత్తుకెళారు. పుష్కరఘాట్‌లో భక్తులు స్నానాలు చేసేందుకు ఏర్పాటు చేసిన నల్లాలు కనిపించడం లేదు. అక్కడ ప్రస్తుతం నిర్మానుషంగా కనిపిస్తుంది.





పుష్కరఘాట్లకు ఏడాది పూర్తి

కనగల్ మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద, కనగల్ వాగు బ్రిడ్జి దిగువన నిర్మించిన పుష్కరఘాట్లకు ఏడాదికాలం పూర్తి అయ్యింది. గతేడాది కృష్ణా పుష్కరాల నేపద్యంలో భక్తుల సౌకర్యార్థం దర్వేశిపురం ఎల్లమ్మ ఆలయం సమీపంలో రూ 1.5 కోట్లు, కనగల్ వాగు బ్రిడ్జి దిగువన తిరుమలనాదుని ఆలయానికి చేరువలో రూ 1.5 కోట్ల నిదులతో వీటిని నిర్మించారు. అయితే 12 రోజుల పాటు కొనసాగిన పుష్కరాల్లో లక్షలాదిగా ఊహించని రీతిలో భక్తులు తరలివచ్చి ఆయా ఘాట్లలో పుణ్యస్నానాలను ఆచరించారు. పుష్కర ఘాట్ల వద్ద స్నానాలకు ఒకటి రెండు రోజులు నీటి కొరత ఏర్పడినప్పటికీ అనంత రం నీటికొరత లేకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దర్వేశిపురం పుష్కర ఘాట్‌ను సందర్శించి ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా వుంటే దర్వేశిపురం ఆలయం వద్ద నిరుపయోగంగా ఉన్న పుష్కర ఘాట్‌ను భక్తుల స్నానాలకు కోనేరుగా మార్చేందుకు రూ.6లక్షల25 వేలను ఎండోమెంట్ అధికారులు కేటాయించారు. త్వరలో ఇందుకు సంబం ధించిన పనులు ప్రారంభించనున్నారు.





ఆర్భాటమే తప్పా పట్టించుకోవడం లేదు

పుష్కరాల సమయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆర్భాటం చేసి మంచినీటి ట్యాంక్‌లు నిర్మించారు. పుష్కరాలు ముగిసాక అని నిరుప యోగంగా మారాయి. దీంతో లక్షల రూపాయలు వృధా అయ్యాయి. వాటిని పట్టించుకునే నాథుడే లేడు. మంచినీటికి సొంతం ఇబ్బందులు పడుతున్నాం.

- అంజయ్య, పెద్దమునిగల్

కోట్ల నిధులు వృథా

పుష్కరాల అనంతరం పట్టించుకున్ననాథుడే లేడు. ఈ ఏడాది జిల్లా కలెక్టర్ వచ్చి అన్ని వసతులతో ఘాట్‌ను పునరుద్ధరిస్తామని, ఘాట్ వద్ద బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గత ఏడాది కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఘాట్ అధ్వానంగా మారింది. కలెక్టర్ హామీని నెరవేర్చాలి.

- ఇంద్రకటంటి శ్రీను, పాలకవీడు



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



